నల్లగొండ ప్రభాత వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 23, జనవరి 2026 | 16 పేజీలు






# నేడు జిల్లాకు గవర్నర్ రాక

**మట్టపల్లి క్షేత్రంలో ప్రత్యేక పూజలు**

**ఏర్పాట్లు సిద్ధం చేసిన అధికారులు**

మఠంపల్లి, ప్రభాతవార్త

సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గంలోని మట్టపల్లి కి నేడు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆయన సతీమణి సుధా దేవ్ వర్మ రానున్నారు.




# వినూత్న విధానానికి.. శ్రీకారం

**ఫోన్ చేస్తే ఇంటికే రానున్న పోలీసులు**

**సత్వర న్యాయం అందించేందుకు చర్యలు**

**ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు**

**డిజిపి ఆదేశాల మేరకు అమలు**

**ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట) :** ప్రజలకు పోలీస్ శాఖ సేవలు రోజురోజుకు దగ్గరవుతున్నాయి. వినూత్న విధానాలను ప్రవేశ పెడుతూ బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుంది. ఫిర్యాదులపై వెంటనే స్పందించేందుకుగాను ఇంటి వద్దకే పోలీసులు రానున్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు, సైబర్ క్రైమ్స్ జరగకుండా నివారించేందుకు, రోడ్డు భద్రతా చర్యలు ప్రతి ఒక్కరూ పాటించేందుకు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డ్రగ్స్ నివారణకు, ఫ్రెండ్లీ పోలీసింగ్ పేరుతో పోలీస్ శాఖ ప్రజలకు ఎంతో విలువైన సేవలు అందిస్తుంది. ఈ నేపథ్యంలో మరో అడుగు ముందుకేసి ఫోన్ చేస్తే చాలు బాధితుల ఇంటి వద్దకు పోలీసులు వచ్చి ఫిర్యాదులను తీసుకొని వెంటనే ఇంటి వద్ద ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నారు.

తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ప్రారంభించారు. సూర్యాపేట జిల్లాలో నూతన విధానానికి పోలీస్ శాఖ శ్రీకారం చుట్టింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ శాఖ అధికారులు కోరారు. ఈ క్రమంలో నడిగూడెం మండలం తెల్లబెల్లి గ్రామంలో తొలి కేసు నమోదయింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు పోలీసులు ఇంటికి వెళ్లి పూర్వాపరాలు పరిశీలించి వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తెల్లబెల్లి గ్రామానికి చెందిన దివ్యాంగురాలు భూమా




# మనీ ఉన్నోళ్లకే.. ప్రాధాన్యత

**పుర పోరులో వ్యయానికి వెనకాడని ఆశావాహులు**

**కొన్ని మున్సిపాలిటీలో త్రిముఖ పోటీ**

**గెలుపు గుర్రాల కోసం వేట**

**నేతలకు తలనొప్పిగా మారిన అభ్యర్థుల ఎంపి**

**భువనగిరి ఖిలపై అందరి దృష్టి**

**మరోసారి వేడెక్కిన రాజకీయం**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికల సమరం రోజురోజుకూ రసవత్తరంగా మారుతోంది. అధికార, ప్రతిపక్షాల మధ్య పోరు ఒక్క ఎత్తయితే, టికెట్ ఆశావహుల మధ్య అంతర్గత పోటీ మరో ఎత్తుగా మారింది. మనీ ఉన్నోళ్లకే ప్రాధాన్యత అన్న విమర్శలు బలంగా వినిపిస్తుండగా, ఎన్నికల ఖర్చుకు వెనకాడని అభ్యర్థులు టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.పలు మున్సిపాలిటీల్లో పరిస్థితి త్రిముఖ పోటీకి దారి తీస్తోంది. అధికార పార్టీతో పాటు ప్రధాన ప్రతిపక్షం, స్వతంత్రులు లేదా స్థానిక ప్రభావశీలులు బరిలో దిగే అవకాశం కనిపిస్తోంది. దీంతో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. ప్రతి వార్డులోనూ గెలుపు గుర్రం ఎవరు? అన్న చర్చ జోరుగా సాగుతోంది.టికెట్ల ఎంపిక నేతలకు

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశాం




**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినికి తెలిపి జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్**

నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి జనవరి 22

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశాము అని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినికి జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్ నుండి మున్సిపల్ ఎన్నికల నిర్వహణ విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికల కు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని, మున్సిపల్ ఎన్నికలకు జిల్లాలో 475 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, రిజర్వేషన్లు అమలు చేశామని, 70 మంది ఆర్వోలు, 68 మంది ఏఆర్వోలను

# అదనపు కలెక్టర్ భాస్కరరావుకు ఐఏఎస్ హోదా

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని మర్యాదపూర్వకంగా కలిసిన అదనపు కలెక్టర్

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా విధులు నిర్వహిస్తు న్నఏపూరి భాస్కర్ రావుకు ఐఏఎస్ హోదాలభించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం కలెక్టర్ గా హోదా పొందిన ఏ .భాస్కర్ రావు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావును హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు .ఆయన సొంతూరు ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం చెరువు మాధవరం.సామాన్య దర్జీ కుటుంబంలో భాస్కర్ రావు జన్మించారు. ఆయన తల్లి దండ్రులు రాంబాయమ్మ, వీరభద్రయ్య. తండ్రి చిన్నతనంలోనే చనిపోగా సోదరులు భాస్కర్ రావును నాగేశ్వర్ రావు, సీతారామారావులు ఉన్నత చదువులు చదివించారు. ఆయనకు భార్య శ్రీదేవి, ఇద్దరు కుమారులు (కవల పిల్లలు) ఉన్నారు. 1995లో గ్రూప్2 పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఖమ్మం జిల్లా వైరా డిప్యూటీ తహసీల్దార్ రెవెన్యూశాఖలో ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించారు. 1998లో ఖమ్మంలోనే తహసీల్దార్గా నియమితులయ్యారు. 2010లో డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందారు. ఆంధ్ర ప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ప్రాజెక్టు పీడీగా పనిచేశారు. అనంతరం 2013లో భువనగిరి ఆర్డీఓగా ఏడాది పాటు విధులు నిర్వహిం చారు. అనంతరం 2014లో సచివాలయంలో ఐటీసెల్ జేడీ గా ,2016లో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ గా



పదో న్నతి పొంది నఆయ న రెవెన్యూ అ దనపు కలెక్టర్ గా నిర్మల్ లో విధుల్లో చేరారు. జనగామ, నల్ల గొం డ, యాదాద్రి భువ నగిరి జిల్లాల రెవెన్యూ అదనపు కలెక్టర్ విధు లను నిర్వహించారు. 2024లో మార్చి 13 నుంచి యాదగిరిగుట్ట దేవస్థానం ఈఓగా బాధ్యతలు స్వీ కరించారు.ఆలయగోపురం స్వర్ణ తాపడం పనులు విజయవంతంగా పూర్తి చేశారు.ప్రస్తు తం యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల, రెవెన్యూ అదనపు కలెక్టర్ గా కొనసాగుతున్నారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తనకు ఐఏఎస్ హోదా లభించడం ఆనందం గా ఉందన్నారు. ఐఏఎస్ గా హోదా పొందిన అదనపు కలెక్టర్ ను ఉద్యోగ సంఘాల తోపాటు పలువురు ప్రజాప్రతినిదులు ఘనంగా సన్మానించారు.

## క్రీడల పట్ల యువత ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### భువనగిరి బారసోసియేషన్ అధ్యక్షుడు: వెంకటయ్య గౌడ్



**భువనగిరి రూరల్ జనవరి 22 ప్రభాతవార్త :** క్రీడలలో యువత ఉత్సాహంగా పాల్గొనాలని భువనగిరి బాగా శ్రీశైలం అధ్యక్షుడు వల్లందాస్ వెంకటయ్య గౌడ్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని ఎస్ ఎల్ ఎన్ ఎస్ డిగ్రీ కళాశాలలో బిజెపి మండల అధ్యక్షుడు చిర్గా సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సంసద్ క్రీడ మహోత్సవంలో భాగంగా క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వల్లందాస్ వెంకటయ్య గౌడ్ హాజరై క్రికెట్ క్రీడను ప్రారంభించారు. ఈ సందర్భంగా భువనగిరి జిల్లా కోర్టు న్యాయవాదుల టీం వర్సెస్ చందుపట్ల టీంలు తలపడడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ బొల్లేపల్లి కుమార్, న్యాయవాదులు డి జగన్ మోహన్ రెడ్డి, ఎం సాయికిరణ్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శులు నాగు వినోద్ కుమార్, మాటూరి అనిల్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బబ్బూరి సురేష్ గౌడ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పడమటి మాణిక్యం రెడ్డి, బబ్బురి శంకర్, కొత్తపెల్లి బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికునికి ఆర్థిక సహాయం

**భూదాన్ పోచంపల్లి,జనవరి22, ప్రభాత వార్త:**

మున్సిపల్ కేంద్రంలో అనారోగ్య కారణాల వల్ల తండ కిషన్ గౌడ్ ఇటీవల మృతి చెందడం జరిగింది, పోచంపల్లి మున్సిపల్ కల్లుగీత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు గునిగంటి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కండె యాదయ్య గౌడ్, చెరుకు బిక్షపతి గౌడ్, చెరుకు అంజయ్య గౌడ్, బండి యాదగిరి గౌడ్, కొయ్యడ నరసింహ గౌడ్,తండ వెంకటేష్ గౌడ్, కొండ యాదయ్య, కట్కూరి పాండు, చెరుకు బాలయ్య,తంతరపల్లి వెంకటేష్,తండ నరసింహా గౌడ్, చెరుకు మల్లేష్, తండ నాగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఐఏఎస్ హోదా ఖరారుపై అదనపు కలెక్టర్ భాస్కర్ రావుకు అభినందనలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**



యాదాద్రి భువనగిరి జిల్లా లో స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్గా విధులు నిర్వహిస్తున్న భాస్కర్ రావు గారికి కేంద్ర ప్రభుత్వం ఐఏఎస్ హోదా ఖరారు చేసిన సందర్భంగా గురువారం భువనగిరిలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి, చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి ల తో పాటు పలువురు మండల తహసీల్దార్లు, సూపరింటెండెంట్లు కలిసి అదనపు కలెక్టర్ను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతి పొందిన స్థానిక సంస్థల అదనపు కలెక్ట భాస్కర్ రావు పరిపాలనా సేవలు జిల్లాకు మరింత మేలు చేకూరుస్తాయని అధికారులు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## రవీందర్ మృతి పట్ల సంతాపం తెలిపిన పలువురు నాయకులు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 22**



నార్కెట్ పల్లి పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసునూరి రవీందర్ అనారోగ్యంతో మరణించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, నార్కెట్పల్లి సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆది నుండి గత ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించిన గొప్ప సీనియర్ నాయకులు రవీందర్ మృతి మండల కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఊశయ్య అన్నారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి మనోధైర్యాన్ని కల్పించారు. నివాళులర్పించిన వారిలో చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ అయితరాజు యాదయ్య, సట్టు సత్తయ్య, మాదాసు నర్సింహా, వేముల నరసింహ, వడ్డేగోని నరసింహ, పుల్లెంల శ్రీనివాస్, జిల్లా మహేష్,జిల్లా చిన్న, లింగాల దేవేందర్, పర్రెపాటి యాదగిరి, జనగా లింగస్వామి, లింగాల యాదయ్య, ఐతరాజు వెంకన్న తదితరులు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

## కట్టంగూర్ కేజీబీని సందర్శించిన కేంద్ర బృందం

**కట్టంగూర్, జనవరి 22, ప్రభాతవార్త,**



కట్టంగూరు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం కేజీబీవీ కట్టంగూరు పాఠశాలకు అండర్ సెక్రెటరీ, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, గవర్నమెంట్ అఫ్ ఇండియా రామ్ నివాస్, మరియు స్టేట్ అబ్జర్వర్ సతీష్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు ప్రతి తరగతిలోని విద్యార్థిని యొక్క పఠన నైపుణ్యాన్ని పరీ క్షించారు. భౌతిక సదుపాయాలను విద్యార్థులకు కల్పించినటువంటి వసతులను గమనించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాల వసతులు గురించి అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారిని నీలాంబరి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేత్రదానాన్ని కుటుంబ సంప్రదాయంగా మార్చిన పసునూరి కుటుంబం

### భార్యాభర్తలు ఇద్దరూ నేత్రదానం చేసి ఆదర్శంగా నిలిచారు..




**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 22** నల్గొండ జిల్లా నార్కట్పల్లి గ్రామానికి చెందిన పసునూరి రవీందర్ (వయస్సు 73) గురువారం ఉదయం 4.00 గంటలకు, నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రి నందు పరమపదించారు. దుఃఖం మధ్యలోనూ మానవతను మరచిపోని పసునూరి కుటుంబ సభ్యులు, ఆయన నేత్రాలను దానం చేసి మానవ సేవకు నిలువెత్తు ఉదాహరణగా నిలిచారు. లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ – ఐ డొనేషన్ సెంటర్ కౌన్సిలర్ చంద్రశేఖర్ చిరునోముల, లయన్ ఎల్ వి కుమార్ అభ్యర్థన మేరకు ఉదయం 6.00 గంటలకు, ఐ డొనేషన్ సెంటర్ టెక్నీషియన్ బచ్చలకూర జాని చే నేత్రదాన సేకరణ పూర్తయింది. ఈ నేత్రదానం ద్వారా ఇద్దరు కార్నియల్ అంధులకు చూపు వెలుగునిచ్చే అవకాశం లభించింది.ఇందులో అత్యంత గర్వకారణమైన విషయం ఏమిటంటే, పసునూరి రవీందర్ సతీమణి భారతమ్మ కూడా 1012 2025 నాడు స్వర్గస్తులు కాగా నేత్రదానం చేసి, సమాజానికి ఆదర్శంగా నిలిచారు. భార్యాభర్తలు ఇద్దరూ నేత్రదానం చేయడం ద్వారా, నేత్రదానాన్ని కుటుంబ సంప్రదాయంగా పాటించిన అరుదైన కుటుంబంగా పసునూరి కుటుంబం చరిత్రలో నిలిచింది అని ట్రస్ట్ చైర్మన్ లయన్ కెవి ప్రసాద్ తెలిపారు.మరణానంతరం కూడా ఇతరులకు చూపునిచ్చి జీవించే మహాదానం చేసిన ఈ కుటుంబం, సమాజంలో నేత్రదానంపై అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది అని, వారి ఈ త్యాగస్ఫూర్తి అనేక కుటుంబాలకు మార్గదర్శకంగా నిలుస్తుంది అని మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరనాథ్ కడిమి తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ ఐ డొనేషన్ సెంటర్ సభ్యులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్య బృందం, పసునూరి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, పసునూరి రవీందర్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తోంది అని మేనేజర్ డాక్టర్ పుల్లారావు తెలియజేశారు.నేత్రదానం – మరణానంతరం కూడా జీవించే మహత్తర సేవ అని, నేత్రదానంపై మరింత సమాచారం కొరకు, తమ కౌన్సిలర్ చంద్రశేఖర్ చిరునోముల ను 9948143299 నెంబర్ వద్ద లేదా కోఆర్డినేటర్లు కక్కిరేణి శ్రీనివాస్ ను 9848188448, కోట సరిత ను 9640807775 నెంబర్ ల పై సంప్రదించాలని కోరారు.

## ఐదు రోజుల పని దినాలు అమలు చేయాల్సిందే..



కోదాడ, జనవరి 22, ప్రభాతవార్త:

ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వారానికి ఐదు రోజుల పని దినాలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ పట్టణంలో అన్ని బ్యాంకుల యూనియన్లు గురువారం పట్టణంలో భారీ బైక్ ర్యాలీ ప్రదర్శన చేపట్టారు. స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన శాఖ ఎదుట వివిధ బ్యాంకుల ఉద్యోగులు, సిబ్బంది పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఐదు రోజుల పని దినాల డిమాండ్ ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉందని, కేంద్ర ప్రభుత్వం దీనిపై మొండి వైఖరి వీడాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బ్యాంకుల్లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, దీనివల్ల ఉన్న ఉద్యోగులపై పని ఒత్తిడి విపరీతంగా పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి, కొత్త నియామకాలు చేపట్టాలని కేంద్రాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శివకుమార్, చీఫ్ మేనేజర్ వీరస్వామి, వెంకటరత్నం, ఉమా మహేష్, చిట్టిబాబు, రాము, నందన్ రెడ్డి, సౌజన్య, రమ్య, సాయి వివిధ బ్యాంకుల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ రాయితీల ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి:ఎమ్మెల్యే పద్మావతి



మునగాల, జనవరి 22, ప్రభాతవార్త :

ప్రభుత్వ రాయితీల ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. ప్రభుత్వం నుంచి సబ్సిడీ పై అందించే వ్యవసాయ పరికరాలను గురువారం మునగాల రైతు వేదిక లో పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని,రైతులకు వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తుందని,రైతులందరికీ ఉచిత విద్యుత్ సరఫరాతో పాటు, వివిధ ఐకెపి సెంటర్ల ద్వారా రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందన్నారు. సన్నరకం వడ్లకు బోనస్ ఇచ్చి తమ ప్రభుత్వం రైతు ప్రభుత్వం గా పేరుగాంచి రైతులకు అండగా నిలిచిందని ఆమె తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న సరికొత్త నిర్ణయాల తో దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రం అత్యధిక వరి దిగుబడి సాధించిన రాష్ట్రంగా దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని ఆమె తెలిపారు. రైతులకు కావలసిన సాగునీటిని సకాలంలో అందజేసేందుకు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చేస్తున్న కృషి ఒకవైపు, మరోవైపు రైతాంగ సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వారి సమస్యల పరిష్కారానికి వేగంగా నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతాంగానికి అండగా నిలుస్తున్నారు అని అన్నారు . నియోజకవర్గ పరిధిలోని రైతులందరికీ తమకి ఎటువంటి పనిముట్లు అవసరమైన సంబంధిత వ్యవసాయ అధికారికి దరఖాస్తు చేసుకున్న వెంటనే సదరు వస్తువులను పంపిణీ చేసే విధంగా తాను కృషి చేస్తానని, నియోజకవర్గ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సహకారంతో కోదాడ ను రాష్ట్రంలోని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా రూపొందించేందుకు కృషి చేస్తున్నానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో తాసిల్దార్ సరిత, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్,మండల వ్యవసాయ అధికారి బి రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి , మునగాల, తాడువాయి గ్రామ సర్పంచులు నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, కొలిశెట్టి రాంబాయమ్మ బుచ్చి పాపయ్య, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరువతమ్మ సుధీర్ ,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, గ్రామ ఉప సర్పంచ్ కాసర్ల వెంకట్, పార్టీ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఉప్పుల జానకి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ మున్సిపల్ ఎన్నికల బరిలో సీపీయం.




కోదాడ, జనవరి 22, ప్రభాతవార్త:

త్వరలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కోదాడ మున్సిపాలిటీ లో సిపిఎం పార్టీ పోటీ చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు తెలిపారు. బుధవారం స్థానిక సుందరయ్య భవన్లో జరిగిన సిపిఎం పట్టణ కమిటీ సమావేశం లో పాల్గొని ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో కలిసి వచ్చే శక్తులతో కలుపుకొని ఎన్నికల బరిలో పోటీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కోదాడ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా సిపిఎం బరి లో నిలుస్తుందన్నారు. పేదల కోసం కోసం అనునిత్యం ప్రజా ఉద్యమాలు నిర్వహించే కమ్యూనిస్టులను ప్రజలు ఆదరించాలన్నారు. కర్ణకోటి నవీన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు మెదరమట్ల వెంకటేశ్వరరావు, సిఐటియు నాయకులు వి నారాయణ, సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, పట్టణ కమిటీ సభ్యులు కుక్కడపు నళిని, గొర్రె ముచ్చు మరియన్న, నక్క గోపి, పాప చారి, జంగపల్లి శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ ఆర్టీవో కార్యాలయం గుడిబండకు మార్పు



. కోదాడ, జనవరి 22, ప్రభాతవార్త :

కోదాడ రవాణా శాఖ యూనిట్ కార్యాలయాన్ని మండల పరిధిలోని గుడిబండలో కేటాయించిన 2 ఎకరాల నూతన స్థలానికి తరలించనున్నట్లు ఎంవిఐ జిల్లాని తెలిపారు. సూర్యపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, కోదాడ ఆర్డీవో, ఎమ్మార్వో ల సమన్వయంతో రవాణా శాఖకు కేటాయించినట్లు తెలిపారు. ఇన్‌చార్జ్ జిల్లా రవాణా అధికారి ఎస్. జయప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం అధికారులు గుడిబండలో నూతనంగా కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారులు రాజా మొహమ్మద్, కె. శ్రీనివాసులు, అసిస్టెంట్ మోటార్ వాహన తనిఖీ అధికారులు సంపత్ గౌడ్, జి.ఆర్. చరణ్ పాల్గొన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు ఈ స్థలం అనుకూలంగా ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుతం మున్సిపల్ పరిధిలోని తమ్మరలో కొనసాగుతున్న కోదాడ రవాణా శాఖ యూనిట్ కార్యాలయం త్వరలోనే గుడిబండకు పూర్తిగా మారనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ మార్పుతో కోదాడ ప్రజలకు రవాణా సేవలు మరింత సులభంగా, సమర్థవంతంగా అందనున్నాయన్నారు.

## నిధుల మంజూరుకు వినతి

నడిగూడెం, జనవరి 22, ప్రభాతవార్త

:నడిగూడెం మండల కేంద్రంతో పాటు మండలంలో అన్ని గ్రామాలకు నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టాలని కోదాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరువతమ్మ సుధీర్ కోరారు. గురువారం ఎమ్మెల్యే ను కలిసి వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రం తో పాటు మండల వ్యాప్తంగా గ్రామాలలో రైతులు పొలాలకు వెళ్ళు ప్రధాన డొంక రోడ్లు రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని ,వర్షాలు వచ్చినప్పుడు రైతుల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు.మండల కేంద్రంలో ప్రధాన వాగు కాలువ సమస్యను త్వరగా పరిష్కరించాలని, సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని ,గ్రామంలో నూతనంగా విద్యుత్ స్తంభాలు ట్రాన్స్పార్మర్లుఏర్పాటు చేయాలని ,డ్రైనేజీలు సిసి రోడ్లుల కు ఎక్కువ నిధులు కేటాయించాలని ,మండల కేంద్రంలో ఉన్న ఇరిగేషన్ శాఖ పాత భవనం పూర్తిగా శిథిలం అయిపోయిందని నూతన కార్యాల భవనాన్ని ఏర్పాటు చేయాలని,తలసిదార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ చుట్టు ప్రహరీ గోడ కు నిధులు మంజూరు చేయాలని కోరారు.గ్రామాలతో పాటు మండలానికి ఎక్కువ నిధులు కేటాయించి మరింత అభివృద్ధి చేయాలని చైర్ పర్సన్ తిరువతమ్మ సుధీర్ ఎమ్మెల్యేను కోరారు. గ్రామం తో పాటు మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుండు పాపయ్య, కాసాని నాగేశ్వరరావు, నాగరాజు, హైమద్, విజయ్, శ్రీకాంత్ ,దినేష్, గోపి ,సందీప్ ,సమద్ ,శ్రీరామ్, రియాజ్ ,ఆశీఫ్ ,గోపాల్ ,శ్రీను, మహేష్, నరేష్ పాల్గొన్నారు.




## ఫలితాల మెరుగుకు ప్రత్యేక తరగతులు

నడిగూడెం, జనవరి 22, ప్రభాతవార్త :

పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలను సాధించేందుకుగాను ప్రత్యేక తరగతుల నిర్వహణ కొనసాగుతుంది. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సిలబస్ పూర్తి గావించి రివిజన్ చేపిస్తున్నారు. ఉదయం, సాయంత్రం రెండు పూటలా గంటసేపు ప్రత్యేక తరగతులు కొనసాగిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించే దిశగా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతుల సందర్భంగా విద్యార్థులకు అల్పాహారం కూడా అందిస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేసింది. ప్రధానోపాధ్యాయులు నిర్ణయించిన టైం టేబుల్ ప్రకారం ప్రత్యేక తరగతులు రోజు ఒక సబ్జెక్టు నిర్వహిస్తున్నారు. టెస్టులు పెడుతూ విద్యార్థుల విజ్ఞానాన్ని, ప్రతిభను పరిశీలిస్తున్నారు. టెస్టుల్లో మార్కులు తక్కువగా వస్తే మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రత్యేక తరగతులకు హాజరు కాకపోతే వెంటనే తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు సమాచారం ఇస్తున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతో పాటు సంక్షేమ గురుకులాల్లో కూడా ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నాయి. ఫిబ్రవరిలో ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నారు. మండల విద్యాశాఖ అధికారులు కూడా ప్రత్యేక తరగతులు నిర్వహణను తనిఖీ చేస్తున్నారు. ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఈ తరగతులు దోహదపడనున్నాయి.

## గ్రామాల్లో నర్సరీల ఏర్పాటు

నడిగూడెం, జనవరి 22, ప్రభాతవార్త :

మండలంలోని వివిధ గ్రామాలలో నర్సరీల ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మొక్కల పెంపకం నిమిత్తం నర్సరీలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం విత్తనాలను పాకెట్లలో పోసి మొక్కల పెంపకానికి చర్యలు తీసుకుంటున్నారు. జూలై, ఆగస్టు మాసాల్లో నిర్వహించే వనమహోత్సవం కార్యక్రమం నాటికి మొక్కలను పెంచి నాటేందుకు సిద్ధం చేయనున్నారు. గ్రామ జనాభాను బట్టి మొక్కల పెంపకం చేపట్టారు. కొన్ని గ్రామాలలో 20వేల మొక్కలు మరికొన్ని గ్రామాల్లో 40 వేల మొక్కలు పెంచేందుకు నిర్ణయించి నర్సరీలను ఏర్పాటు చేస్తున్నారు. నీడను, పూలు, కాయగూరలకు సంబంధించి పలు రకాల మొక్కలను నర్సరీలో పెంచుతున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక సిబ్బంది ఎప్పటికప్పుడు నర్సరీలను పర్యవేక్షించి మొక్కల పెంపకానికి చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో సర్పంచులు నర్సరీల ఏర్పాటు పనులను ప్రారంభించారు. మొక్కల పెంపకానికి నీటి , విద్యుత్తు తదితర సౌకర్యాలను కూడా కల్పించారు.

## మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి



నడిగూడెం, జనవరి 22, ప్రభాతవార్త :

మండలంలోని చెన్నకేశవపురం గ్రామంలో నర్సరీ ఏర్పాటు పనులను గురువారం సర్పంచ్ గోసుల రాజేష్ ప్రారంభించారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. పెంచిన మొక్కల ను నాటిన అనంతరం సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. అడవుల శాతం పెరిగినప్పుడే వర్షపాతం శాతం పెరుగుతుందని తద్వారా తాగు, సాగు నీటి సమస్య ఏర్పడదన్నారు. మొక్కలను పెంచి వనమహోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పప్పుల ఉపేందర్, ఉమ, స్వరూప, వీరబాబు, కర్ణాచారి, మనోజ, విజయ, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# బంజారా అఫీషియల్స్ డై నందిని కాలమని ఆవిష్కరణ.



త్రిపురారం,జనవరి 22. ప్రభాతవార్త:.

బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన2026 కాలమాని,దైనం దినను గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి ఎంఈఓ రామాయతు రవి నాయక్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బంజారా సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా బంజారా గోత్రనామాలతో పాటు వారి సనాతన ధర్మాలు ఆచారాలను నేటి యువతకు పరిచయం చేయడం అభినందనీయమన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా వీటిని రూపొందించిన నిర్వాహకులను అభినందించారు. స్థానిక సర్పంచ్ బైరం లక్ష్మి కృష్ణ, ప్రధానోపాధ్యాయులు రవికుమార్, మెం డే వెంకట్, ఎంఆర్ఐ గుండెబోయిన సైదులు యాదవ్, గిరిజన ఉపాధ్యాయ, ఉద్యోగులు సైదానాయక్, బాలునాయక్, సరోజ, సర్పంచులు వెంకట్రాం నాయక్, బిచ్చు, సునీత రమేష్ తదితరులున్నారు.

## చామలేడులో ఆధ్యాత్మిక శోభ..

## కనకదుర్గ, గౌరమ్మ సన్నిధిలో శివస్వాముల పూజలు



గుర్రంపోడు, జనవరి 22, ప్రభాతవార్త:

గుర్రంపోడు మండలంలోని చామలేడు గ్రామంలో కనకదుర్గ కాలనీ గురువారం ఆధ్యాత్మిక నిలయంగా మారింది. కాలనీ వాసుల ఆధ్వర్యంలో స్థానిక కనకదుర్గమ్మ, గౌరమ్మ దేవాలయ ప్రాంగణంలో శివ స్వాములకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ ఆధ్యాత్మిక వేడుక దేవాలయ అర్చకులు కొప్పోజు నాగరాజు చారి ఆధ్వర్యంలో, ప్రముఖ పురోహితులు అన్నెపర్తి శివాజీ శర్మ, భార్గవ్ శర్మల పర్యవేక్షణలో శాస్త్రోక్తంగా నిర్వహించబడ్డాయి. ఆలయంలోని అమ్మవార్లకు, స్వామివారికి విశేష అభిషేకాలు, అర్చనలు జరిపారు. అనంతరం శివ స్వాములకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, మంగళ హారతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి, భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో భక్తిభావం వెల్లివిరిసేలా ఈ వేడుకను విజయవంతంగా నిర్వహించినట్లు నిర్వాహకులు ఈ సందర్భంగా తెలియజేశారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



గుర్రంపోడు, జనవరి 22, ప్రభాతవార్త:

వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని గుర్రంపోడు ఎస్ఐ రాజు అన్నారు. గురువారం మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో గల మైనార్టీ బాలుర గురుకుల కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం,మైనర్లు వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నిర్లక్ష్యం కారణంగా నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి అన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ ఫా రూక్, అధ్యాపకులు మన్న వేణుగోపాల్, బజ్జూరి గోవర్ధన్, అతియా అంజుమ్, సమీనా సుల్తానా, దార్ల శ్రీలత, నక్కల రాజు, మర్రెడ్డి శ్రీలత విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం.

త్రిపురారం,జనవరి 22. ప్రభాతవార్త:.



మండలంలోని పలు గ్రామాలలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని విద్యుత్ ఏఈ అ డావత్ బాలు తెలిపారు. గురువారం మండలంలోని రాజేంద్రనగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల బుడ్డి తండాలో స్థానిక సర్పంచ్ ధనావత్ రమేష్ నాయక్ విజ్ఞప్తి మేరకు గ్రామంలో నిర్వహించిన విద్యుత్ ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నెలకొన్న వివిధ రకాల విద్యుత్ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. విద్యుత్ సంస్థ నుండి మెరుగైన సేవలు పొందేందుకు అన్ని రకాల వినియోగదారులు రెవిన్యూ పెంచడంలో సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ పవన్ కుమార్, లైన్ ఇన్స్పెక్టర్ శంకర్ నాయక్, లైన్ మెన్ అశోక్, సిబ్బంది అశోక్, మధుసూదన్ రెడ్డి,రమేష్ తదితరులున్నారు.

## సమ్మె నోటీసు ఇచ్చిన సాగర్ ఆస్పత్రి కాంట్రాక్ట్ సిబ్బంది



నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 22

కార్మిక చట్టాలను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న నాలుగు కోడ్ల విధానాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్లతో ఫిబ్రవరి 12వ తేదీన చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సిఐటియు జిల్లా నాయకులు ఎస్. కె బషీర్ ఆధ్వర్యంలో గురువారం సాగర్ కమలా నెహ్రు ఏరియా ఆసుపత్రి కాంట్రాక్టు సిబ్బంది ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ హరికృష్ణకు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎస్ కె బషీర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు సంబంధించిన 29 చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు కోడ్లను అమలు చేయటానికి గత సంవత్సరం నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్ ను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2025 ను రద్దు చేసి, ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ల తో జాతీయస్థాయిలో దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12వ తేదీన ఒక్కరోజు సమ్మెను నిర్వహిస్తున్నామని తెలిపారు.జాతీయ కార్మిక సంఘాలు,ఫెడరేషన్లు నిర్వహించే ఈ సమ్మె లో కార్మిక,రైతు,వ్యవసాయ కార్మిక సంఘాలన్నీ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గోవిందు రాజు, గుజ్జుల కొండలు నాగార్జునసాగర్ కమలానెహ్రు ఆసుపత్రి కాంట్రాక్ట్ సిబ్బంది చంద్ర శేఖర్, దేవయ్య, పాపయ్య, సైదులు, శ్యాంప్రసాద్, దుర్గయ్య, నాగమణి, నాగరత్నమ్మ, ఆదిలక్ష్మి, భారతి తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ కు ఘనంగా వీడ్కోలు సన్మానం

హాలియా, ప్రభాతవార్త, జనవరి 22:

హాలియా మున్సిపాలిటీ కమిషనర్ గా పనిచేసి బుధవారం బదిలీ అయిన రామదుర్గారెడ్డిని మున్సిపాలిటీ సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు గురువారం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కమిషనర్ మాట్లాడుతూ ఇక్కడ పని చేసిన కాలంలో సహకరించిన ప్రజాప్రతినిధులు, మున్సిపల్ ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు, పరిసరాల పరిశుభ్రతకు కృషి చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మేనేజర్ ఎండి రఫీ, మాజీ కౌన్సిలర్లు వర్ర వెంకటరెడ్డి, అన్నపాక శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది సైదులు, ఉమర్, రవికుమార్, కర్ణాకర్, శ్రీశైలం, రాజు, వెంకటేశ్వర్లు, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.




## సమన్వయంతోనే గ్రామ అభివృద్ధి

పెద్దవూర జనవరి 22 ప్రభాతవార్త



సమన్వయంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, సర్పంచ్ జటావత్ రవి నాయక్ అన్నారు. గురువారం చింతపల్లి గ్రామపంచాయతీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధి పైన దృష్టి పెట్టాలని వారికి సూచించారు. అనంతరం గ్రామపంచాయతీలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన తీర్మానాలను ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శివకృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ జానపాటి ఎల్లయ్య యాదవ్, వార్డ్ మెంబర్లు జటావత్ భీమ్ సింగ్, కట్టెబోయిన నరేష్ యాదవ్, ఆడెపు సైదులు, ప్రమీల, కమ్మీ, విష్ణు ప్రియ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఎరువులను సద్వినియోగం చేసుకోవాలి

పెద్దవూర, జనవరి 22 ప్రభాతవార్త



యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి బి శ్రవణ్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎరువుల షాపులనూ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ గోదాం వద్ద వచ్చి రైతులతో మాట్లాడి యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకున్న వారితో మాట్లాడి వారి అభిప్రాయం తీసుకున్నారు. అందరికీ అందుతుందా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. దుకాణదారులు యూరియా వచ్చిన వెంటనే యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. ఈ యాప్ వల్ల రైతులు తమ సమయాన్ని వెచ్చించి క్యూలో నిలబడి తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఇంటి వద్ద ఉండే యాప్లో బుక్ చేసుకున్నట్లయితే వెంటనే సంబంధిత షాప్ దగ్గరికి వెళ్లి తీసుకోవచ్చన్నారు. ఆయన వెంట ఏ ఓ సందీప్ కుమార్, మనోహర్ తదితరులు ఉన్నారు.

## పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



త్రిపురారం, జనవరి 22. ప్రభాతవార్త:

పశు సంపదను సంరక్షించుకునేందుకు వాటికి సోకే వ్యాధులను ముందస్తుగా నివారించేందుకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వంచనపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ సంకల మద్ది శశికళ అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని పలుగుతండా గ్రామంలో గోపాలమిత్ర పశు వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ సునీత రమేష్ తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులలో సోకే వివిధ రకాల వ్యాధుల నిర్ధారణ, నివారణ చర్యలతో వాటిని అరికట్టి పశుసంపదను కాపాడుకోవాలన్నారు. 48 గేదెలకు సోకిన వివిధ రకాల వ్యాధులను గుర్తించి వాటికి వైద్యం చేయడంతో పాటు 36 దూడలకు నట్టల నివారణ మందులు తా పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనూష నాగు, గోపాలమిత్ర సూపర్ వై జర్ శివారెడ్డి, గోపాలమిత్రులు అమర్ సింగ్, అశోక్,శ్రీను తదితరులున్నారు.

## నిరంతరం సాధన చేస్తే సాధ్యం కానిది లేదు..



చండూరు, జనవరి 22, ప్రభాత వార్త:

విద్యార్థులు నిరంతరము సాధన చేస్తూ చదివితే సాధించలేనిది ఏదీ ఉండదని చండూరు ఆర్డీవో శ్రీదేవి అన్నారు. గురువారం చండూరు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పిఆర్ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ చైర్మన్ చెల్లం పాండురంగారావు ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు పాల్గొని మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేస్తూ కష్టపడి చదవాలని పేర్కొన్నారు. ఆర్డీవో శ్రీదేవి, యాదగిరిరావు విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ బొమ్మరబోయిన వెంకన్న ప్రేరణాత్మక గీతాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. మండల సిపిఐ ప్రధాన కార్యదర్శి నలపరాజు సతీష్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ శేఖర్, చండూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఏ. కోటీశ్వర్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విజయలక్ష్మి మ్మ, గంట వెంకన్న, సైదులు, సుధీర్‌బాబు, కె. వెంకట్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముష్టిపల్లి గ్రామాభివృద్ధికి కీలక తీర్మానాలు

నాంపల్లి, జనవరి 22, ప్రభాతవార్త:



ముష్టిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ జక్కల మంజుల మల్లయ్య అధ్యక్షతన మొదటి గ్రామసభ గురువారం అత్యంత ఉత్సాహంగా జరిగింది. గ్రామంలో నెలకొన్నమౌలిక సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధే ధ్యేయంగా జరిగిన ఈ సభలో ప్రజల సమక్షంలో పలు కీలక తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంజుల మల్లయ్య మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్య, డ్రైనేజీ, పారిశుద్ధ్య లోపాలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా గ్రామంలో తీవ్రంగా ఉన్న కోతుల బెడద, వీధి కుక్కల సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని సభలో నిర్ణయించారు. ఉపాధిహామీ పథకం కింద కూలీలకు పని కల్పించడం, గ్రామాల్లో ఇంకుడు గుంతల నిర్మాణంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూషపాక ఈదయ్య, పంచాయతీ కార్యదర్శి అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, వార్డు సభ్యులు మంగమ్మ, లక్ష్మమ్మ, విజయేందర్‌రెడ్డి, రోజా, అనిత, నాగమణి, శ్రీకాంత్, రాజేష్, గురువేశ్, శ్రీకాంత్, మాజీ ప్రజాప్రతినిధులు విష్ణుమూర్తి, వెంకటేశ్వర్లు, రాములు, సాయన్న, నరసింహ, గ్రామపంచయతీ సిబ్బంది, యువకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## వెల్మకన్నె జెడ్పీహెచ్ఎస్‌లో స్వపరిపాలన దినోత్సవం

గట్టుప్పల్ + జనవరి 22 ప్రభాతవా

గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధుల పాత్రలు స్వీకరించి ఒక రోజు పాటు బాధ్యతలు నిర్వహించారు. విద్యార్థులు తమకు అప్పగించిన పాత్రలను పూర్తిగా అవగాహన చేసుకుని, హుందాగా విధులు నిర్వహించడం విశేషంగా నిలిచింది. దీనివల్ల ఉపాధ్యాయ వృత్తిలోని కష్టసుఖాలు, బాధ్యతలు, గొప్పతనం విద్యార్థులకు ప్రత్యక్షంగా అనుభూతి అయ్యాయి. అలాగే అధికారుల పాత్రల్లో వ్యవహరించిన విద్యార్థులు పరిపాలనలోని హుందాతనం, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎదురయ్యే సవాళ్లు, బాధ్యతాయుత నిర్ణయాల ప్రాధాన్యతను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా గి. స్ఫూర్తి, ముఖ్యమంత్రిగా వరికుప్పల దినేష్, ఉపముఖ్యమంత్రిగా శీ. గౌతమ్, విద్యాశాఖ మంత్రిగా దీ. నవ్య, ఎమ్మెల్యేగా దీ. రాజేష్, సర్పంచ్‌గా రీ. కాలేశ్వర్ రాజ్, తితిశిది చైర్మన్‌గా తీ. సిద్ధార్థ, జిల్లా కలెక్టర్‌గా రీ. నిఖిల, జాయింట్ కలెక్టర్‌గా జు. దీపిక, దీనివీగా దీ. సాయిశ్రీ, లీనివీగా దీ. కావ్య, లీశిదీవీగా దీ. వసికర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. బుగ్గ రాములు ప్రసంగిస్తూ, ఒక రోజు ఉపాధ్యాయులు, అధికారులు గా బాధ్యతలు నిర్వర్తించిన విద్యార్థులను అభినందించారు. నేటి బాలలే రేపటి పౌరులుగా, అధికారులుగా ఎదిగి సమాజంలోని అసాంఘిక శక్తులను ఎదుర్కొని, సమాజాన్ని మంచి మార్గంలో నడిపిస్తూ దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు వి. లింగయ్య, తి. దేవదాస్, దీ. వాచస్పతి చారి, తీ. మల్లయ్య, జబున్నీసా బేగం, తీ. మల్లేష్, గీ. సుమ, వ్యాయామ ఉపాధ్యాయుడు కొండ పరమేశం పాల్గొన్నారు.

## శివన్నగూడ రిజర్వాయర్ పనులకు అడ్డగింత

మర్రిగూడ జనవరి 22 ప్రభాతవా



నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం శివన్నగూడ రిజర్వాయర్ పనులను నర్సిరెడ్డిగూడ ముంపు గ్రామస్థులు గురువారం అడ్డుకున్నారు. తమ సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ నిర్మాణ పనులను నిలిపివేశారు. ముంపుకు గురవుతున్న తమకు ఇళ్ల స్థలాలు, ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం, ఒక ప్రభుత్వ ఉద్యోగం, అలాగే ఫిషింగ్ రైట్స్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం జరగకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో శ్రీను, వెంకటేష్, రజిత, రాములమ్మ తదితర ముంపు గ్రామస్థులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలతో భవిష్యత్తు నాశనం



మర్రిగూడ జనవరి 22 ప్రభాతవా

బాల్య వివాహాల నిర్మూలన లక్ష్యంగా ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార రథం పోస్టర్లను గ్రామ సర్పంచ్ వీరమళ్ళ శిరీష, రాపోలు యాదగిరి కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలో ఇంకా బాల్య వివాహాలు జరుగుతుండటం అత్యంత విచారకరమని పేర్కొన్నారు. బాల్య వివాహాలను అడ్డుకోవడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం చట్టరీత్యా నేరమని, దీనివల్ల బాలబాలికల భవిష్యత్తు తీవ్రంగా దెబ్బతింటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మునయ్య, యశోద తదితరులు పాల్గొన్నారు.

## శివన్నగూడలో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు

మర్రిగూడ జనవరి 22 ప్రభాతవా

శివన్నగూడ గ్రామపంచాయతీ పరిధిలో అంగన్వాడి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శివన్నగూడ గ్రామ సర్పంచ్ రాపోలు యాదగిరి మాట్లాడుతూ, గ్రామంలో ప్రతి ఒక్కరూ చట్టాన్ని పాటించి 18 సంవత్సరాలు నిండిన అమ్మాయిలకు మాత్రమే వివాహాలు చేయాలని గ్రామ ప్రజలను కోరారు. బాల్యవివాహాలు పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తాయని, వాటిని అడ్డుకోవడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అనంతరం నల్గొండ జిల్లా కేంద్రం నుండి వచ్చిన ప్రత్యేక బృందం బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలు, చట్టపరమైన చర్యలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు, అంగన్వాడి సూపర్వైజర్, టీచర్లు, గ్రామ ప్రజలతో కలిసి బాల్యవివాహాలు చేయబోమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శిశు సంక్షేమ శాఖ అంగన్వాడి సూపర్వైజర్ వైష్ణవి మేడం, పంచాయతీ కార్యదర్శి శ్రీమతి లక్ష్మీ, గ్రామ ఉపసర్పంచ్ శ్రీమతి జంగిలి శాంతమ్మ మల్లయ్య, అంగన్వాడి టీచర్లు శ్రీమతి రాపోలు విజయశ్రీ, శ్రీమతి చిట్యాల సువర్ణ, శ్రీమతి పెరుమళ్ళ అనసూర్య, నీలకంఠ రామస్వామి దేవస్థానం ధర్మకర్త ముడిగ నరసింహ, వార్డు సభ్యులు పూల సతీష్, శ్రీ మేడిపల్లి వెంకటయ్య, శ్రీ బండి నరసింహ, వరికుప్పల సురేష్, కాటం మహేష్, గెంటల రమణమ్మ పుష్పరాజ్, బోయపల్లి రేణుక శ్రీను, ఊరుపక్క అనంత తదితరులు పాల్గొన్నారు.

## ఇందుర్తిలో టీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

మర్రిగూడ జనవరి 22 ప్రభాతవా

ఈ నెల రెండో తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త ఏరుకొండ లింగయ్య కుటుంబానికి ఇందుర్తి టీఆర్ఎస్ పార్టీ తరఫున రూ.42 వేల ఆర్థిక సహాయం అందజేశారు. లింగయ్య అకాల మరణంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, పార్టీ కార్యకర్తలు చొరవ తీసుకుని విరాళాలు సేకరించి ఈ సహాయాన్ని అందజేశారు. ఒక ఫోన్ కాల్ ద్వారా పార్టీ తరఫున సహాయం చేయాలన్న పిలుపునిచ్చిన వెంటనే స్పందించి సహకరించిన ప్రతి ఒక్కరికీ టీఆర్ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. టీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ తన కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.




## యూరియా కోసం రైతుల పక్షాన బీఆర్ఎస్ ధర్నా

మర్రిగూడ:జనవరి 22 ప్రభాతవా



యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో రైతులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, యూరియా బుకింగ్ యాప్ వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసినప్పటికీ యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు రోజంతా ఫర్టిలైజర్ దుకాణాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. చదువురాని రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని తెలిపారు. కొంతమంది దళారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని యూరియాను నిల్వ చేసుకుంటూ రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే యూరియా బుకింగ్ యాప్‌ను రద్దు చేసి, ఆధార్ కార్డు ఆధారంగా ప్రతి రైతుకూ నేరుగా యూరియా అందించాలంటూ డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో మండలంలోని బీఆర్ఎస్ మండల స్థాయి నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాంరెడ్డిపల్లిలో పిచ్చి మొక్కల తొలగింపు,

మర్రిగూడ, జనవరి 22ప్రభాత వా



మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామాభివృద్ధి కార్యక్రమాలు గురువారం చేపట్టారు. గ్రామంలోని ఆవాసాల మధ్య పెరిగిన పిచ్చి మొక్కలు, అలాగే సీసీ రోడ్లకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను డోజర్ల సహాయంతో గ్రామ సర్పంచ్ లపంగి నరసింహ తొలగించారు. అలాగే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నిధుల నుంచి మంజూరైన వీధిలైట్లను గ్రామపంచాయతీ పరిధిలోని ఆవాస గ్రామాలైన తానేదార్‌పల్లి, చర్లగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేశారు. వీధిలైట్లు లేని కరెంటు స్తంభాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో వెలుతురు అందేలా లైట్లను బిగించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పొగాకు సైదులు, పగిల్లా శంకర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సిరిపంగి శ్రీను పాల్గొని అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. గ్రామంలో పరిశుభ్రత, భద్రత మెరుగుపడేందుకు ఇలాంటి పనులు కొనసాగిస్తామని గ్రామ పాలకవర్గం తెలిపింది.

## రైతులకు సరిపడ యూరియా నిల్వలు

మర్రిగూడ, జనవరి 22:ప్రభాతవా



మండలంలో రైతులకు అవసరమైనంత యూరియా పూర్తిగా అందుబాటులో ఉందని సహాయ వ్యవసాయ సంచాలకులు బి. వేణుగోపాల్ తెలిపారు. గురువారం మర్రిగూడ మండలంలోని పలు ఫెర్టిలైజర్ షాపులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, యూరియా నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు తమ ఇంటి నుంచే ఫెర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకుని, యాప్‌లో ఎంపిక చేసిన షాప్‌లో యూరియా తీసుకోవాలని సూచించారు. యూరియా బుకింగ్ సమయంలో రైతులు తమ పంట వివరాలను సరిగా నమోదు చేయాలని ఆయన కోరారు. ఇప్పటివరకు యాప్ ద్వారా యూరియా తీసుకున్న రైతులు సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. మర్రిగూడ మండలంలో గత మూడు రోజులలో యాప్ ద్వారా 1363 మంది రైతులు మొత్తం 3108 యూరియా బ్యాగులు పొందినట్లు వెల్లడించారు. ఫెర్టిలైజర్ యాప్‌లో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే, వెంటనే పై అధికారులకు సమాచారం అందించి సమస్యలను పరిష్కరిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సహస్, విస్తరణ అధికారి విజయ్, ఫెర్టిలైజర్ షాప్ నిర్వాహకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఫోన్ రాగానే పేరు కనిపిస్తోందా ?

**చిట్యాల రూరల్, జనవరి 22, ప్రభాతవార్త :**

మీ చరవాణిలో కాంటాక్ట్ లిస్టులో లేని నంబర్ నుంచి ఫోన్ రాగానే కాల్ చేసిన వ్యక్తి పేరు స్క్రీన్‌పై కనిపిస్తోందా? అయితే ఇది ప్రభుత్వం టెలికాం రంగంలో తీసుకొచ్చిన తాజా నియంత్రిత సేవల ఫలితం. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) కాలర్ పేరు ప్రదర్శించే వ్యవస్థకు ఇటీవల గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సౌకర్యం పూర్తిగా టెలిఫోన్ నెట్‌వర్క్ ఆధారంగా పనిచేయనుంది. అందువల్ల ట్రూ కాలర్ వంటి థర్డ్ పార్టీ యాప్‌ల అవసరం లేకుండానే, సిమ్ కార్డు తీసుకునే సమయంలో ఆధార్ కేవైసీ ద్వారా నమోదైన వివరాల ప్రకారం కాలర్ పేరు స్వయంచాలకంగా కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ విధానం కొన్ని ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా అమలులో ఉండగా, దశలవారీగా మార్చి నాటికి దేశవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే, పేరు ప్రదర్శించకూడదని భావించే వినియోగదారులకు ఫోన్ సెట్టింగ్స్‌లోనే ఐచ్ఛిక అవకాశం కల్పించే అంశాన్ని కూడా కేంద్రం పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ కొత్త విధానం అమలుతో అనవసర కాల్స్, మోసపూరిత ఫోన్ కాల్స్‌పై కొంతవరకు నియంత్రణ సాధ్యమవుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు

## క్రీడా పోటీలను ప్రారంభించిన ఎంపీడీవో

**కట్టంగూర్, జనవరి 22, ప్రభాతవార్త,**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు నిర్వహిస్తున్న సీఎం కప్ 2026 క్రీడల నిర్వహణలో భాగంగా గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఈదులూరులో కట్టంగూర్ మండల పరిధిలోని కట్టంగూర్ క్లస్టర్ లో గ్రామపంచాయతీ స్థాయి క్రీడలను నిర్వహించారు. ఈ క్రీడలకు ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెరుమల్ల జ్ఞాన ప్రకాష్ రావు, మండల విద్యాధికారి అంబటి అంజయ్య పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు గ్రామస్థాయి క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా సీఎం కప్ క్రీడలను నిర్వహించడం హర్షించదగ్గ విషయం అని తెలిపారు. ఈనెల 29 నుండి 30 వరకు జరిగే కట్టంగూరు మండల స్థాయి సీఎం కప్ క్రీడలలో మండలంలోని క్రీడాకారులు అందరు పాల్గొనాలని మండలంలోని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నర్సిరెడ్డి వ్యాయామ ఉపాధ్యాయులు మాణిక్యం, పుల్లయ్య, జగదీష్ వివిధ గ్రామాల గ్రామ కార్యదర్శులు గ్రామస్తులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## డిండి పట్టణ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తా

### డిండి సర్పంచ్ నల్లగంతుల రవి



**డిండి, జనవరి 22, ప్రభాతవార్త,** డిండి మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చడమే లక్ష్యంగా పనిచేస్తానని డిండి నూతన సర్పంచ్ నల్లగంతుల రవి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని పలు వార్డులను ఆయన సందర్శించి, ఆయా వార్డులలో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఏడో వార్డులో అవార్డు మెంబర్ మంచినీటి సమస్యను దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి మోటార్ ను రిపేర్ చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవి మాట్లాడుతూ డిండి మండల కేంద్రంలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ రాజు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి సహకరించిన దాతలు

### మహిళల కొరకు సొంత స్థలాన్ని గ్రామపంచాయతీకి అప్పగింత



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 22** నార్కెట్పల్లి మండలంలోని ఎల్లారెడ్డి గూడెం గ్రామం నూతన సర్పంచి ఎల్లెందుల లింగస్వామి,పాలకవర్గ సభ్యులు, జిల్లా నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి సారధ్యంలో, సీనియర్ నాయకులు సాగర్ల సైదులు మార్గదర్శకత్వంలో అభివృద్ధికీ తమ సొంత భూమిని ఎల్లారెడ్డిగూడెం గ్రామపంచాయతీకి అందజేశారు జగడం సోదరులు. ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన జగడం పురుషోత్తం రావు, రామ్మో హన్రావు, దయాకర్ రావు,ప్రభాకర్ రావు,సుధాకర్ రావు, దామోదర్ రావు, సురేందర్రావు,అమరేందర్ రావులు తమకు చెందినటువంటి రెండు గుంటల స్థలాన్ని గ్రామ పంచాయతీ అభివృద్ధి కొరకు బుధవారం వీలునామ రాసి ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం వారి సహకారం ఎంతో అమూల్య మైనదని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి అన్నారు. గ్రామంలో మహిళల కంటూ ఒక భవనం ఏర్పాటు చేయాలని సంకల్పించామని ఆ సోదరులను సంప్రదించగా వారు వెంటనే స్పందించి తమ భూమిని గ్రామపంచాయతీకి అందజేయడం ఎంతో హర్షనీయమని, దీనివల్ల గ్రామ అభివృద్ధికి ఎంతగానో సహకరించిన వారు అవుతారని ఈ సందర్భంగా కొనియాడారు, అభివాదం చేశారు. అనంతరం నాయకులు పాలకవర్గ సభ్యులు దాతలను ఘనంగా సన్మానించి వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జగడం సుధాకర్ రావు సొంత ఊరి పై ప్రేమతో గ్రామ అభివృద్ధి కొరకు తన వంతు వ్యక్తిగత సహకారంగా లక్ష రూపాయల చెక్కును కూడా సర్పంచికి అందజేశారు. నాయకులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 22**



వైశ్యుల కులదైవం సేవా త్యాగం వంటి గుణాలను అవలంబించాలని సందేశాన్ని అందించిన శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవాన్ని నార్కెట్పల్లి వాసవి భవన్లో వాసవి క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు కార్యక్రమాలలో భాగంగా అమ్మవారి విగ్రహానికి పంచామృత అభిషేకం పుష్పాభిషేకం కనకాభిషేకం ప్రత్యేక అలంకరణ అనంతరం పూజా అక్కైంకర్యాలు నిర్వహించారు కార్యక్రమానికి వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు మంచి కంటి సంతోష్ కుమార్ అంజలిదుర్గ కార్యదర్శి పసునూరి సంపత్ సుమ కోశాధికారి గారి వెంకన్న పల్లెర్ల నాగలక్ష్మి ఆర్యవైశ్య మండల మహాసభ అధ్యక్షుడు బిళ్ళ కంటి శ్రీకాంత్ గీత, పసునూరి పాండురంగయ్య, దోస పార్థి ప్రసాద్,దేవరశెట్టి నారాయణ, పసునూరి నరసింహ హేమలత, పాల్వాయి ప్రసాద్ ధనలక్ష్మి,గంధం భాస్కర్, దోసపాటి విష్ణుమూర్తి, కోటయ్య,రఘు,ఇడుకుళ్ళ బిక్షమయ్య,గర్రె కళావతి, కర్నాటి రమాదేవి, శ్రీదేవి, వాణి,దాచేపల్లి రవీందర్, బండారు రమేష్ సంధ్య,పబ్బతి ప్రసాద్, తదితరులు, పుర ప్రముఖులు పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించి ఆశీస్సులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## వెంకమ్మ మృతి పట్ల సంతాపం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 22**

నార్కెట్‌పల్లి మండలం చిన్ననారాయణపురం గ్రామానికి చెందిన జెంగిలి వెంకమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు కొత్త నరసింహ యాదవ్, ఊదరి లింగస్వామి, యానాల శ్రీనివాసరెడ్డి,దాసోజు కోటి, సురేష్,నగేష్,ప్రవీణ్ వెంకట్, శ్రీకాంత్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## బహుజనుల హక్కుల కోసమే బిఎస్పి

**చిట్యాల, జనవరి 22, ప్రభాతవార్త**



భజనుల హక్కుల కోసం, సమానత్వం కోసం సామాజిక న్యాయం కోసం పోరాటం చేసే పార్టీ బీఎస్పీ అని పార్టీ జోనల్ ఇంచార్జ్ కత్తుల కాన్సిరాం, ఈసీ నెంబర్ గ్యార శేకర్ లు అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో చిట్యాల మున్సిపాలిటీలో అన్ని వార్డులకు పోటీ చేయునట్లు వారు తెలిపారు. మున్సిపాలిటీలో నిజమైన ప్రత్యామ్ బీఎస్పీ మాత్రమేనని ఈ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో శ్రీహరి, కృష్ణ, తరుణ్, సాంబశివ తదితరులున్నారు.

## ప్రజలతో మమేకమై టీ తాగు తూ

**చిట్యాల, జనవరి 22, ప్రభాతవార్త**



ప్రజలతో మమేకమై సామాన్య వ్యక్తుల టీ స్టాల్ లో టీ తాగుతూ చిరుమర్తి లింగయ్య ప్రజలతో చిట్యాల మున్సిపల్ ఓటర్లతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బిఆర్ఎస్ హాయంలో పట్టణానికి తీసుకొచ్చిన నిధులను, చేసిన అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను గుర్తు చేశారు. చేసిన అభివృద్ధికి చూసి ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.

## నేటి నుండి ప్రధాన మంత్రి సంసద్ ఖేల్ పోటీలు

**చిట్యాల, జనవరి 22, ప్రభాతవార్త**



ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం లో భాగంగా స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో రేపటినుండి భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం స్థాయి వాలీబాల్ పాటల పోటీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీలకు సంబంధించిన డ్రాలను గురువారం తీశారు. ఈ కార్యక్రమంలో నకరికంటే మొగులయ్య, కంబాలపల్లి సతీష్ యాదవ్, గుండాల నరేష్ గౌడ్, కూరెళ్ల శ్రీనివాస్, మాస శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్-2026 ప్రారంభించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ. ప్రభాతవార్త .ప్రతినిధి జనవరి 22**

తెలంగాణ పోలీస్ శాఖ క్రీడా పరంపరను మరింత బలోపేతం చేసే దిశగా, యాదాద్రి జోన్-5 పరిధిలోని పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్-2026 జోనల్ టీం సెలక్షన్స్ నల్లగొండ జిల్లా పోలీస్ క్రీడా మైదానంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఘనంగా ప్రారంభించారు. ఈ జోనల్ సెలక్షన్స్ కు నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి-భువనగిరి, జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది, మహిళా పోలీస్ సిబ్బంది హాజరై తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. ఈ సెలక్షన్స్ లో భాగంగా దాదాపు 40 రకాల క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించగా 100, 200, 400, 800, 1600 మీటర్ల పరుగులు, 5 కిలోమీటర్లు, 10 కిలోమీటర్ల పరుగులు, కబడ్డీ, వాలీబాల్, హ్యాండ్‌బాల్, హైజంప్, లాంగ్ జంప్, షాట్‌పుట్, షటిల్ తదితర క్రీడల్లో పోలీస్ క్రీడాకారులు పాల్గొన్నారు. యాదాద్రి జోన్-5 పరిధిలోని మూడు జిల్లాల నుంచి సుమారు 320 మంది పోలీస్ క్రీడాకారులు ఈ జోనల్ సెలక్షన్స్ లో పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారుల్లో నుంచి ఫిబ్రవరి 2 నుంచి హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్‌కు దాదాపు 140 మంది పోలీస్ క్రీడాకారులను ఎంపిక చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు వృత్తిలో శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, క్రమశిక్షణ అత్యంత కీలకమని




పేర్కొన్నారు. క్రీడలు కేవలం పోటీలకే పరిమితం కాకుండా, పోలీస్ సిబ్బందిలో ఆత్మవిశ్వాసం, సమన్వయం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. యాదాద్రి జోన్-5 పరిధిలోని పోలీస్ క్రీడాకారులు చూపిన ఉత్సాహం, పోటీ పటిమ ప్రశంసనీయమని పేర్కొంటూ, ఈ జోనల్ సెలక్షన్స్ ద్వారా ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభను కనబర్చి, యాదాద్రి జోన్-5కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్‌లో లక్ష్యసాధనతో, కఠిన సాధనతో పాల్గొనాలని సూచించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే ప్రతి పోలీస్ ఉద్యోగి తెలంగాణ పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలవడమే కాకుండా, యువతకు ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో (నోడల్ ఆఫీసర్ )అడిషనల్ ఎస్పి వినోద్, అడిషనల్ ఎస్పి రమేష్, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, ఎస్బి సిఐ రాము, ఆర్.ఐలు సంతోష్, శ్రీను, హరిబాబు, నరసింహ, కళ్యాణ్ రాజ్, సురేష్, ఆర్.ఎస్.ఐ సాయి రాం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికు ముదినికి తెలిపిన**
**జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్**





**నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి జనవరి 22** బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్ నుండి మున్సిపల్ ఎన్నికల నిర్వహణ విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికల కు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని, మున్సిపల్ ఎన్నికలకు జిల్లాలో 475 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, రిజర్వేషన్లు అమలు చేశామని, 70 మంది ఆర్వోలు, 68 మంది ఏఆర్వోలను నియమించామని, వివిధ నోడల్ టీములను ఏర్పాటు చేశామని, నోడల్‌అధికారుల శిక్షణ, నామినేషన్ సెంటర్లు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ,కౌంటింగ్ సెంటర్లు, సదుపాయాలు కల్పిస్తున్నామని, సీసీ కెమెరాల ఏర్పాటు, మైక్రో అబ్జర్వర్లు, సెక్టర్ అధికారుల నియామకం ఇప్పటికే పూర్తి చేశామని , శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. బ్యాలెట్ పేపర్ ముద్రణ, పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు ,విద్యుత్తు, మూత్రశాలను ర్యాంపులు, దివ్యాంగులకు వీల్ చైర్లు ఏర్పాటు చేశామన్నారు. సమస్యాత్మక , అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు .ఎఫ్ ఎస్ టి ,ఎస్ ఎస్ టి ల. టీములకు శిక్షణ తరగతులు పూర్తి చేసామని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుమిదిని మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వివరాలను అప్లోడ్ చేయటం, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, వివిధ రకాల కమిటీల ఏర్పాటు వంటి అంశాలపై సూచనలు చేశారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ , స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి , దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్లు హాజరయ్యారు.

# బాధితుడి వద్దకే వెళ్లి ఫిర్యాదు నమోదు చేసిన కనగల్ పోలీసులు

**కనగల్ .ప్రభాతవార్త .జనవరి 22**

బాధితులు వివిధ కారణాల వల్ల పోలీస్ స్టేషన్‌కు వచ్చి స్వయంగా ఫిర్యాదు ఇవ్వలేని ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, తెలంగాణ పోలీస్ శాఖ పౌర కేంద్రిత / బాధిత కేంద్రిత పోలీసింగ్ విధానంలో భాగంగా ప్రజల వద్దకే వెళ్లి న్యాయం అందించే వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఈ క్రమంలో నల్లగొండ జిల్లా కనగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మదనపురం గ్రామానికి చెందిన బొల్లిగొర్ల గురువయ్య అనే వ్యక్తి ఇటీవల ఒక వ్యక్తి దాడిలో గాయపడి, నల్లగొండలోని సంరక్ష ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం పోలీసు అధికారుల దృష్టికి వచ్చింది. ఇట్టి విషయంపై జిల్లా ఎస్పీ స్పందించి, వెంటనే కనగల్ ఎస్ఐ రాజీవ్ రెడ్డి తో మాట్లాడగా, ఆయన ఆదేశాల మేరకు కనగల్ పోలీసు అధికారులు తక్షణమే స్పందించి బాధితుడి వద్దకు చేరుకున్నారు. గాయాల కారణంగా బాధితుడు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు ఇవ్వలేని పరిస్థితి ఉండటంతో, పోలీసు అధికారులు ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని కలుసుకొని, అతనికి జరిగిన అన్యాయాన్ని వివరంగా అడిగి తెలుసుకున్నారు. బాధితుడి వాంగ్మూలాన్ని అక్కడికక్కడే నమోదు చేసి, స్పాట్‌లోనే నీ.ళి నమోదు చేయడం జరిగింది. అనంతరం కేసుపై దర్యాప్తు ప్రారంభించి, నిందితుడిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకునేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో న్యాయం కోసం తప్పనిసరిగా పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేదని, అవసరమైతే పోలీసులే బాధితుల వద్దకు వెళ్లి ఫిర్యాదు స్వీకరిస్తారని తెలిపారు. ముఖ్యంగా గాయపడిన వారు, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారు, వృద్ధులు, మహిళలు, అసహాయ వర్గాలకు బాధిత కేంద్రిత పోలీసింగ్ ద్వారా తక్షణ న్యాయం అందించడమే తెలంగాణ పోలీస్ శాఖ లక్ష్యమని స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ప్రజల భద్రత, రక్షణ, న్యాయం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ఎవరైనా అన్యాయానికి గురైతే భయపడకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరారు.






# దోరేపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ శ్రమదానం

**కనగల్ మండలం జనవరి 22, ప్రభాతవార్త:**




దోరేపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో వాలంటీర్స్ పాఠశాలలో మరియు గ్రామంలో రోడ్లమీద ఉన్నటువంటి కంప చెట్లను, పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయడమే కాకుండా మురికి కాలువలో ఉన్న చెత్తా చెదారమును తొలగించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బక్క ఎల్లమ్మ మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న సమస్యల పైన అవగాహన కల్పిస్తూ పరిసరాల పరిశుభ్రతను గూర్చి ప్రజలలో చైతన్యం తీసుకురావాలని పేర్కొన్నారు. అదేవిధంగా పగిడిమర్రి గ్రామంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ సిక్స్ ఆధ్వర్యంలో వాలంటీర్లు గ్రామంలో రోడ్ల వెంట ఉన్న కంప చెట్లను తొలగించి రహదారుల వెంబడి పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ నర్సింగ్ కోటయ్య ఎన్ఎస్ఎస్ యూనిట్ సిక్స్ ప్రోగ్రాం ఆఫీసర్ కంబాలపల్లి శివరాణి , అధ్యాపకులు కె నాగరాజు, పంచాయతీ కార్యదర్శి గణేష్, పగిడిమర్రి గ్రామ సర్పంచ్ నాగవల్లి నాగమణి, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు, బక్క రాజశేఖర్, గ్రామ ప్రజలు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ తోటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు

**నల్గొండ రూరల్ జనవరి 22, ప్రభాతవార్త:**



నల్గొండ మండలం పరిధిలోని పానగల్ క్లస్టర్ రైతు వేదిక భవనంలో గురువారం ఆయిల్ ఫామ్ తోటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా డిహెచ్ఎస్ఓ సుభాషిని, డీజిఎం యాదగిరి హాజరైనారు. వారు మాట్లాడుతూ.. ఆయిల్ ఫామ్ తోటల సాగుకు ఎలాంటి నేలలు శ్రేష్టమైనవి, దీని సాగుతో రైతుల పెట్టుబడి, దిగుబడి, రాబడిల గురించి రైతులకు వివరించారు. రైతులు వాణిజ్య పంటల వైపు దృష్టి సారించి అధిక లాభాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓ అనంతరెడ్డి, డ్రిప్ అగ్రోమిస్ట్ శంకర్, మండల వ్యవసాయ విస్తరణ అధికారి అబ్దుల్ వాసి సత్తార్, కోరమండల్ ఏజిఎం ప్రసాద్, ఇఫ్కో మేనేజర్ వెంకటేష్, ఆయిల్ ఫామ్ డిస్టిక్ మేనేజర్స్, ప్లాంటేషన్ ఆఫీసర్స్, ఫీల్డ్ స్టాఫ్, ఆయిల్ ఫామ్ ఫార్మర్స్, అసోసియేషన్ ఫార్మర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడుగా సాగర్ల కర్ణాకర్ యాదవ్

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 22** బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో బీసీ విద్యార్థి సంఘం మహాత్మా గాంధీ యూనివర్సిటీ అధ్యక్షుడిగా సాగర్ల కర్ణాకర్ యాదవ్ కు నియామక పత్రం అందజేశారు. ఆయన వెంట బీసీ విద్యార్థి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు నల్ల మధు యాదవ్ పాల్గొన్నారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ అంటే ఉద్యమాలకు పురిటి గడ్డ అని, బీసీ రాజ్యాధికారం వచ్చేవరకు పోరాడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి యూనివర్సిటీ అధ్యక్షుడు వాడపల్లి నవీన్, శ్రీశైలం, సర్దార్ నాయక్, వినయ్ తదితరులు పాల్గొన్నారు




# ఆడబిడ్డ పుడితే ఐదువేలు

## సర్పంచ్ నవ్వ శృతి అరవింద్

బీబీనగర్, జనవరి 22 ప్రభాతవార్త:"



ఆడబిడ్డ పుట్టిందని భారంగా భావించవద్దు" అని ఆడపిల్ల పుట్టిందని భయపడకుండా వారికి భరోసా కల్పించడమే ప్రధాన లక్ష్యంగా భావించి ఇటీవల నూతనంగా ఎన్నికైన ఒక సర్పంచ్ నవ్వ శృతి అరవింద్ తాను సర్పంచ్ గా ఉన్న గ్రామంలో ఒక వినూత్న పథకానికి శ్రీకారం చుట్టారు. అదే ఆడబిడ్డ పుడితే 5000 పథకం. తన సొంత నిధులు ఏర్పాటు చేసి అందించేందుకు ఈ పథకం ఏర్పాటు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని రహీంఖాన్ గూడ గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ నవ్వ శృతి అరవింద్ ఆడబిడ్డ పుడితే 5000 పథకాన్ని ప్రారంభించారు. ఇటీవల గ్రామంలో జన్మనిచ్చిన ఆడబిడ్డకి తన సొంత నిధుల ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. సందర్భంగా సర్పంచ్ శృతి అరవింద్ మాట్లాడుతూ తాను సర్పంచిగా ఎన్నికైన సందర్భంగా తన పదవీకాలం మొత్తంలో గ్రామంలో జన్మనిచ్చిన ప్రతి ఆడబిడ్డకి ఐదువేల రూపాయలు తన సొంత నిధులు ద్వారా అందిస్తానని తెలిపారు. ఇటీవల కాలంలో పడమటి సోమవారం గ్రామంలో అప్పుడు జన్మించిన పసిపాపను దేవాలయంలో వదిలివేయడం సంఘటనకు చలించిపోయానని అన్నారు. నేను కూడా ఒక ఆడబిడ్డ నే కదా ఆడపిల్ల అంటే బరువు కావద్దని అన్ని రంగాలలో ఆడపిల్లలు రాణిస్తుంటే ఈ ఆధునిక యుగంలో కూడా ఇంకా ఆడ మగనే భేదభిప్రాయాలు రావడం దురదృష్టకరమని అన్నారు. గ్రామంలో కూడా మహిళలను అన్ని రంగాల్లో ముందు ఉంచాలని నా ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్, గ్రామ ఉప సర్పంచ్ మంచాల ప్రభాకర్, మాజీ సర్పంచ్ గన్నెబోయిన సత్యనారాయణ గౌడ్, వార్డ్ సభ్యులు మంచాల కుమార్, ఎలిమినేటి శంకర్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల రామారావు గౌడ్, మాజీ ఉప సర్పంచ్ రాపాక జంగయ్య యాదవ్, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కునోజు నరసింహ చారి, గ్రామ పెద్దలు నోముల రాంరెడ్డి, మంచాల నరహరి, పంజాల గణేష్, పబ్బాల బాల్ రాజ్, మారబోయిన జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన గ్రామ సర్పంచ్

ఆత్మకూర్ ఎం జనవరి 20 ప్రభాతవార్త



ఆత్మకూరు గ్రామానికి చెందిన శ్యామల సాలమ్మ (70) నిన్న గుండెపోటుతో మృతి చెందారు ఈరోజు మృతురాలి పార్థవదేహానికి గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, బీసు చందర్ గౌడ్, 9వ వార్డ్ మెంబర్ తవిటి శైలజ రాజు, 6వ వార్డు మెంబర్ లోడి సోములు, సీనియర్ నాయకులు లోడి శ్రీను, మాజీ వార్డు మెంబర్ వరికుప్పల శేఖర్, లోడి కనకయ్య, పెంటయ్య, కోరే కనకయ్య, పరుశురాం బీసు శ్రీహరి, నరహరి, బొడిగె రవి, విష్ణు తవిటి రాజు, కొండపల్లి సాంబ ఏనుగు అరుణ్ రెడ్డి లోడి అంజయ్య, బసవాడ కొమురయ్య, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# తాండ సమస్యలపై ఎమ్మెల్యేను కలిసిన సర్పంచ్ గోపి నాయక్

బీబీనగర్, జనవరి 22 ప్రభాతవార్త:



మండలంలోని రాముని గుంట్ల తండా లో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారం కోసం సర్పంచ్ బానోత్ గోపి నాయక్ గురువారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కలిశారు. సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. గ్రామంలో నెలకొన్ని ఉన్న డ్రైనేజ్ సమస్యలు, సిసి రోడ్డు నిర్మాణం, మంచినీటి ట్యాంక్ పైపులు, వాటర్ ఫిల్టర్ ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గిరిజన తండాల అభివృద్ధికి తాను కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ గోపి నాయక్, ఉప సర్పంచ్ బానోత్ శ్రావణి శ్రీనివాస్, వార్డు సభ్యులు బానోత్ రవి నాయక్, భూక్య సుధాకర్ నాయక్ ఉన్నారు.

# టిపిసిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్

బీబీనగర్, జనవరి 22 ప్రభాతవార్త:



తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండమడుగు గ్రామపంచాయతీ కార్యదర్శి యావగాని వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ గ్రామపంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ జిల్లా కమిటీ ఎన్నికలను నిర్వహించి నూతన కమిటీని ఎన్ను కున్నారు. జిల్లా అధ్యక్షులుగా నరేంద్ర, వైస్ ప్రెసిడెంట్ గా టి. శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ కే. కృష్ణ, ట్రెజరర్ జనరంజన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన యావగాని వెంకటేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు వివిధ మండలాల అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

# చింతల గణపతి మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సంతాపం

బీబీనగర్, జనవరి 22 ప్రభాతవార్త:



మండలంలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన మాజీ సింగల్ విండో డైరెక్టర్ చింతల గణపతి అనారోగ్యంతో మృతి చెందగా మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి గురువారం ఆయన కుటుంబాన్ని పరామర్శించి, ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ చింతల నాగలక్ష్మి లక్ష్మీ నారాయణ, ఉపసర్పంచ్ జిల్కపల్లి లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ అరిగే సుదర్శన్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ సంకూరి నాగరాజు, బాల్ రెడ్డి, ఒగ్గు పాండు, పల్లె యాదిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నకిర్త బాలరాజు, బి ఆర్ ఎస్ ఉపాధ్యక్షులు పొట్న గారి జగన్, టంగుటూరి గణేష్, సీనియర్ నాయకులు సోము రమేష్, కసిరెడ్డి పెద్ద నారాయణరెడ్డి డబికార్ రాజేశ్వర్, చింతల రఘుపతి పాల్గొన్నారు.

# పీఎం సంసాద్ క్రీడలు ప్రారంభం

బీబీనగర్, జనవరి 22 ప్రభాతవార్త:



మండలంలోని గూడూరు గ్రామంలోని బిర్లా ఇంటర్నేషనల్ స్కూల్లో ప్రధానమంత్రి సంసాద్ క్రీడా మహోత్సవ 2025 26 ను బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, జిల్లా సంసాద్ క్రీడా కన్వీనర్లు గుడూరు నారాయణరెడ్డి, పడమటి జగన్మోహన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు పాశం భాస్కర్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానన్నద గౌడ్, మండల కన్వీనర్లు సురకంటి హరిప్రసాద్ రెడ్డి, ఆకుల అఖిల్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఇంజమూరి ప్రభాకర్, పాసులాది రామచందర్, మండల ప్రధాన కార్యదర్శిలు కాసుల శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాసరెడ్డి, మండల ఉపాధ్యక్షులు అప్పు రెడ్డి శ్రీధర్ రెడ్డి, బానోతు బాల్య నాయక్, బుచ్చ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

భూదాన్ పోచంపల్లి, జనవరి22, ప్రభాతవార్త:



పోచంపల్లి చేనేత సిల్క్ టై అండ్ డై చీరల ఉత్పత్తుదారుల సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు, మున్సిపల్ కేంద్రంలోని గురువారం రోజున శ్రీ మార్కండేశ్వర దేవస్థాన ఆవరణంలో ఇటీవల ఎన్నికైన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి భారత పురుషోత్తం, తడక వెంకటేశ్వర్లు, కర్నాటి ధనంజయ, బడుగు చండీకేశ్వరులు, భారత వాసుదేవు, తడక రమేష్, భారత లవ కుమార్, చిక్క కృష్ణ, సీత సత్యనారాయణ, ఎన్నం శివకుమార్ హాజరై కార్యవర్గ ప్రమాణ స్వీకారాన్ని నిర్వహించారు, అధ్యక్షునిగా కర్నాటి బాలరాజ్, ఉపాధ్యక్షులుగా కుడికాల రామ్ నర్సింహ, గంజి బాలరాజ్, ప్రధాన కార్యదర్శి ఈపూరి ముత్యాలు, గోలి యాదగిరి, దుద్యాల రామకృష్ణ, రచ్చ సురేష్, సాంస్కృతిక కార్యదర్శిలుగా సీత భవాని శంకర్, కందగట్ల శంకరయ్య, సీత లక్ష్మణ్, సహాయ కోశాధికారి సీత కృష్ణ, డైరెక్టర్లు కడివేరు సత్యనారాయణ, కడవేరు భాస్కర్, వేముల నరేష్, నామాల హరిబాబు, సూరపల్లి జగదీష్ తదితరులు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.

# నేడు చేనేత కార్మికులకు రుణమాఫీ చెక్కుల పంపిణీ

**భువనగిరి రూరల్ జనవరి 22 ప్రభాతవార్త:** చేనేత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకోవడమే కాంగ్రెస్ లక్ష్యం అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. నేడు జిల్లా కేంద్రంలోని ఏకే ప్యాలస్ లో నియోజకవర్గంలోని చేనేత కార్మికులకు రుణమాఫీ చెక్కులను అందజేస్తామని అనంతరం నియోజకవర్గంలో ఎంపికైన రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు అందజేయనున్నట్లు ప్రకటన ద్వారా తెలిపారు.

## గ్రామీణ క్రీడలను ప్రోత్సాహించడమే సీఎం కప్ లక్ష్యం

### సర్పంచ్ వెంకట్ రెడ్డి




**మిర్యాలగూడ, జనవరి 22. ప్రభాతవార్త:.** గ్రామీణ ప్రాంతాల్లోనే యువతీ, యువకులను ప్రోత్సహించి వారిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీయడమే సీఎం కప్ క్రీడల లక్ష్యమని మిర్యాలగూడ మండలం తుంగపాడు సర్పంచ్ బెడుదూరి వెంకటరెడ్డి అన్నారు. సీఎం కప్ నిర్వహణలో భాగంగా స్థానిక హైస్కూల్లో నిర్వహిస్తున్న క్రీడలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మంగళతో కలిసి మాట్లాడుతూ శారీరిక దారుఢ్యం, మానసికో ల్లాసం స్నేహ సంబంధం పెంపొందించు కోవడంలో భాగంగా ఈనెల 21 నుండి 23 వరకు గ్రామస్థాయిలోని 18 ఏళ్ళ యువతీ యువకులకు కబడ్డీ, ఫుట్ బాల్, ఖోఖో, వాలీబాల్ క్రీడలు నిర్వహించి వారిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి ఈనెల 28 నుండి 31 వరకు మండల స్థాయిలో నిర్వహించే క్రీడలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కె.నర్సింహ, కాంగ్రెస్ పార్టీ మండల కార్యనిర్వాక అధ్యక్షులు కంచుగంట్ల లింగయ్య యాదవ్, క్రీడా ఉపాధ్యాయులు ఎస్.కే.షాహిద్, కె.వెంకన్న, అనిల్ గౌడ్, నాయకులు మచ్చా వెంకన్న, కరుణాకర్ రెడ్డిలతో పాటు వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలి



**మిర్యాలగూడ, జనవరి 22 ప్రభాతవార్త**

పట్టణ పరిధిలో పేరుకు పోయిన సమస్యలు పరిష్కరించాలని బీజేపీ నాయకులు కోరారు. గురువారం ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో నాయకులు మాట్లాడారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల పట్టణంలోని 48 వార్డుల్లో సమస్యలు నెలకొన్నాయన్నారు. అసంపూర్తి యూ జీ డీ పనులతో ఏర్పడ్డ గుంతలు పుడ్చాలని, నాలాల్లో పేరుకు పోతున్న వ్యర్ధాలను తొలగించాలని కోరారు. ప్రజారోగ్యం దృష్ట్యా ప్రతి రోజు శానిటేషన్ జరిపి దోమలు నియంత్రించాలన్నారు. కోతులు, కుక్కలు నియంత్రించడంతో పాటు డంపింగ్ యార్డ్ ని ఊరికి దూరంగా తరలించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులు తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిధులివ్వక అభివృద్ధి కుంటుపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మిర్యాలగూడ ఇంచార్జి సాధినేని శ్రీనివాస్ రావు, పట్టణ 2 అధ్యక్షులు పెద్ద బోయిన వెంకటరమణ యాదవ్ ( వీటి), నాయకులు బంటు సైదులు, పురుషోత్తం రెడ్డి, మాజి కౌన్సిలర్ చిలుకూరి రమాదేవిశ్యామ్, బంటు గిరి, సత్యప్రసాద్, నాగిరెడ్డి, హనుమంత రెడ్డి, బాషా, లక్ష్మారెడ్డి, నాగరాజు,ఆశలత వెంకటేశ్వర్లు, హర్ష, అశోక్, నవీన్, రాజిరెడ్డి కవిత తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో పవిత్ర నదీ జలాలతో నింపిన 1088 కలశాల అవాహనం

**మిర్యాలగూడ, జనవరి 22 ప్రభాతవార్త**



పట్టణంలోని బంగారు గడ్డలో గల శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అత్మార్పణ దివ్యహితమహాకుంభాభిషేక మహోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం 5 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు శ్రీ వాసవిమాతకు విశేష పూజలు నిర్వహించారు. రాత్రి 8 గంటలకు మహా మంగళహారతి, తీర్థప్రసాద వితరణ గావించారు. ఈనెల 23 శుక్రవారం మధ్యాహ్నాం 1గంట నుండి శ్రీ వాసవి మాత మహా ప్రసాదము, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి రథోత్సవ కార్యక్రమం జరుగుతుందన్నారు. పవిత్రమైన కుంభాభిషేకనానికి పెనుగొండ క్షేత్ర వాసవి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ ప్రజ్ఞానందా సరస్వతి బాలస్వామి, శ్రీశ్రీశ్రీ వామన శ్రమ స్వామీజీ వైశ్య గురుమఠం పీఠాధిపతులు విచ్చేయుచున్నారని వారు తెలిపారు. మిర్యాలగూడ వాసవి మాత ఆలయ ఆస్థాన సిద్ధాంతి ఆగమ శిరోమణి బ్రహ్మశ్రీ పీసపాటి లక్ష్మీ గణపతి శాస్త్రి మహోత్సవం కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. భక్తులు సందర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించేందుకు తరలి రావాల్సిందిగా శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం కమిటీ ఇడుకు ళ్ళ జగదీష్, కర్నాటి రమేష్, తిరునగర్ భార్గవ్, కొండూరు రంగయ్య, గౌరు విజయకుమార్ లు కోరారు. ప్రముఖ పారిశ్రామికవేత్త కర్నాటి లక్ష్మీనారాయణ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు, రైస్ మిల్లర్లు, క్లాత్, కిరాణా అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఐద్వా జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

### జిల్లా ఉపాధ్యక్షురాలు జంపాల అండాలు

**రామన్నపేట, జనవరి 22 ప్రభాతవార్త** హైదరాబాద్ లో ఈ నెల 25న జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జాతీయ మహాసభల సందర్భంగా జరిగే బహిరంగ సభకు మహిళలందరూ గ్రామ గ్రామాన కదలి రావాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు జంపాల అండాలు పిలుపునిచ్చారు. మునిపంపుల గ్రామంలో గురువారం ఐద్వా గ్రామ శాఖ ఆధ్వర్యంలో మహాసభల జయప్రదం కోరుతూ చేపట్టిన ప్రచారంలో భాగంగా రంగురంగుల బెలూన్స్ ఎగరేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే బలమైన మహిళా హక్కుల సారథి 5వ జాతీయ మహాసభలకు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వేదిక కానున్నదని, ఈ జాతీయ మహాసభల్లో దేశవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు అవలంబించే మహిళా వ్యతిరేక విధానాలను చర్చించి కార్యాచరణ చేయడం జరుగుతుందని అన్నారు. మహిళలపై ప్రతినిత్యం అత్యాచారాలు అసమానతలు కొనసాగుతున్నాయని,స్త్రీ ని వ్యాపార వస్తువుగా మార్చి పెట్టుబడి వర్గాలు లాబాలు గడిస్తున్నాయని ఆరోపించారు. సమాజంలో ప్రచారాలకు మాత్రమే తప్ప మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకునేందుకు ప్రభుత్వాలు చొరవ చూపడం లేదన్నారు. మహిళల హక్కుల రక్షణ కోసం ఐద్వా చేసే పోరాటాల్లో మహిళలు కదిలి రావాలని ఈనెల 25న జరిగే బారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా శాఖ కార్యదర్శి జోగుల ధనలక్ష్మి, ఐద్వా గ్రామ అధ్యక్ష,కార్యదర్శులు యాదాసు శారద, తాళ్లపల్లి హేమలత,గ్రామ నాయకులు నోముల మంగమ్మ, మోనిక, బొడ్డుపల్లి సంధ్య,ఆకుల ముత్తమ్మ, జంపాల పద్మమ్మ, పులిపలుపుల జయమ్మ,కూనూరు అంజమ్మ, బోనగిరి మోనిక,గంప పద్మ, గంప యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.




## మిర్యాలగూడ వార్త



## హెల్మెట్స్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి

### ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ, జనవరి 22 ప్రభాతవార్త** హెల్మెట్స్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి వాహన దారులకు సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా గురువారం మిర్యాలగూడ పోలీసులు నిర్వహించిన అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ సదస్సులో సబ్ కలెక్టర్ నారాయణఅమిత్ తో కలిసి మాట్లాడారు. బైక్ ప్రమాదాలు జరిగినప్పుడు అత్యధికంగా తల పగిలి చని పోతున్నట్లు నివేదికలు పేర్కొంటున్నయాని, బైక్ నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని కోరారు. మిర్యాలగూడ ప్రధాన రహదారి పై త్వరలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మిర్యాలగూడ ఆటో యూనియన్, లారీ అసోసియేషన్ సభ్యులు విద్యార్థులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డీ ఎస్పీ రాజశేఖర్ రాజు, ఎం వి ఐ చంద్రశేఖర్ గౌడ్, సీఐలు జెట్టి సోమ నరసయ్య, నాగభూషణరావు, పి ఎన్ డి ప్రసాద్, ఎస్ఐలు చల్ల శ్రీనివాస్ యాదవ్, సైదిరెడ్డి, ఏఎస్ఐలు బిక్షం, చంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## హెల్మెట్లతో ప్రాణాలకు భద్రత

**మిర్యాలగూడ, జనవరి 22 ప్రభాతవార్త** ద్విచక్ర వాహనదారులు



అకస్మాత్తుగా ప్రమాదాల బారిన పడినప్పుడు హెల్మెట్లు ధరించడంతో ప్రాణ రక్షణ ఉంటుందని సర్పంచ్ బెడుదూరి వెంకటరెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామంలో గురువారం సర్పంచ్ బెడుదూరి వెంకట్ రెడ్డి గ్రామ పోలీస్ అధికారి నాగరాజు తో కలిసి గ్రామస్తులకు హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కే నరసింహ. నాయకులు కంచుగట్ల లింగ యాదవ్, మచ్చ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి టోర్నమెంట్లో మొదటి బహుమతి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 22** పొడిచేడు గ్రామంలో జరుగుతున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో నార్కెట్పల్లి మండలం అక్కినపల్లి క్రికెట్ జట్టు మొదటి బహుమతి గెలుచుకున్నారు. ఈ ఆటలో పాల్గొన్న క్రీడాకారులు అక్కినపల్లి క్రికెట్ జట్టు కెప్టెన్ కంబాలపల్లి సతీష్, మర్రి శీను, అక్కనపల్లి శ్రవణ్, కోణం రామకృష్ణ,దేవరకొండ శ్రీకాంత్, ఏం రెడ్డి,బెక్కంటి గణేష్, సాయి, మిడిదొడ్డి సాయి, నువ్వుల మహేష్, కొండాల సాయి,తరాల వెంకన్న,కన్నబోయిన ఉపేందర్, అక్కనపల్లి శివ శ్రీనివాస్ రాచకొండ, చీమల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి నియమాలు, భద్రత ప్రతి ఒక్కరూ పాటించాలి

అరైవ్ అలైవ్ అవగాహన

విద్యార్థులు రోడ్డు ప్రమాదాల నివారణకు అంబాసిడర్స్‌గా మారాలి

జిల్లా ఎస్పీ కె.నరసింహ



**హుజూర్ నగర్ టౌన్, జనవరి 22, ప్రభాత వార్త :** రహదారుల ట్రాఫిక్ నిబంధన భద్రతపై ప్రతి ఒక్కరూ అవగా హన కలిగి ఉండి రోడ్డు ప్రమాదా ల నివారణకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ కే. నరసింహ అన్నా రు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత మహా ఉద్యమం, జాతీయ రోడ్డు భద్రత మాసోత్స వాల లో భాగం గా హుజూర్నగర్ పట్టణం లో గల గ్రీన్ ఉడ్ పాఠశాల లో స్థానిక పోలీసుల ఆధ్వర్యం లో విద్యా ర్థులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ కోసం విద్యార్థులు పోలీస్ శాఖతో భాగస్వా మ్యం కావాలని అంబాసిడర్స్ గా మారి తల్లిదండ్రుల కు, సమీప ప్రజలకు రోడ్డు భద్రత గురించి, ప్రయాణ సమయంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలను వివరిం చాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివా రణ ప్రతిఒక్కరి లక్ష్యం కావాలని ప్రస్తుత సమాజంలో దేశర క్షణలో కంటే రోడ్డు ప్రమాదాల బారిన పడి మృత్యువాత పడేవారు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. దేశంలో సంవత్స రానికి 5 లక్షల కు పైగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని వీటిల్లో 1.5 లక్షల పైగా పౌరులు మరణిస్తుం డగా 4 లక్షలు క్షతగాత్రులు అవు తున్నారని అన్నారు.మన తెలంగాణా రాష్ట్రంలో సంవత్స రానికి సగటు న 7 వేల మందికి పైగా పౌరులు ఈ రోడ్డు ప్రమాదా ల్లో మరణిస్తు న్నారని తెలిపారు. ఈ రోడ్డు ప్రమాదాలను నివారిం చడం, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యం చేరడం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీస్ శాఖ, రాష్ట్ర డిజిపి ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ అనే రోడ్డు భద్రత మహా ఉద్యమం కార్యక్రమం ప్రారంభించడం జరిగినదని అన్నారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో ప్రభుత్వం ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మా సోత్స వాలు నిర్వ హించడం జరుగుతుందని అన్నారు.వాహనదారుల నిర్లక్ష్యం వల్లనే అధిక ప్రమాదాలు సంభవి స్తున్నయని తెలిపారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు హెల్మెట్ తప్పక ధరించా లని, కారు ఇతర పెద్ద వాహనా ల్లో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు , మద్యం తాగి వాహనాలు నడప వద్దని, రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపవద్దని అలాగే తప్పుడు మార్గంలో వాహనాలు నడప వద్దన్నారు. ప్రతి వాహన ముకు అన్ని అను మతి పత్రాలు లైసెన్స్ కలిగి ఉండాలి అని కోరారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దు అని కోరా రు. రోడ్డు ప్రమాదాల నివా రణ లో బాధ్యతగా ఉంటాం రోడ్డు భద్రత నియమ నిభంద నలు పాటిస్తూ సురక్షిత డ్రైవింగ్ చేస్తామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.పోలీస్ సేవలో వేగం పారదర్శకత పెంచడంలో భాగంగా రాష్ట్ర డిజిపి బాధితుల ఇంటివద్దనే పోలీస్, ఇంటి నుండే ఎఫ్ ఐ ఆర్ అనే ప్రణాళికను తీసుకొచ్చారని దీనిలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ పటిష్టంగా పని చేస్తుందని తెలిపారు. ఈ కార్య క్రమం లో కోదాడ డిఎస్పీ శ్రీని వాస్ రెడ్డి సీఐ చరమందరాజు, స్పెషల్ బ్రాంచ్ సీఐ రామారావు, ఎస్ఐ మోహన్ బాబు, పాఠశాల ఛైర్మె న్ మ్రరెడ్డి, ప్రిన్సిపాల్ రాజారెడ్డి, ఉపాధ్యాయులు పోలీసు సిబ్బం ది, విద్యార్థులు యువత పాల్గొ న్నారు.

# ఓటు అడిగితే.... బాకీ కార్డు చూపించండి....

బి ఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు పిలుపు



**నేరేడుచర్ల డిసెంబర్ 22 ప్రభాతవార్త** మున్సిపల్ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ ఓటు అడిగితే ప్రభుత్వం అమలు చేయని పథకాల బాకీ కార్డును చూపిం చాలని బి ఆర్ఎస్ పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి పిలుపునిచ్చారు గురువారంనేరేడుచర్ల లో రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బిఆర్ఎస్ పార్టీ మున్సి పాలిటీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో హుజూర్ నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరేయటం ఖాయమని అన్నారు,వికలాంగుల పింఛన్ పెంపు పైసలు, ఆడబిడ్డలకు 2500, స్టూడెంట్స్ కి స్కూటీ. గ్యాస్ సబ్సిడీ పైసలు.ఇలా ఒక్కొక్కరికి లెక్కేస్తే 60 వేల రూపాయల వరకు ఇవ్వాల్సి వస్తుందని వాటన్నిటిని ఇచ్చిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తామని తెలపాలని అన్నారు. ప్రశ్నించే బిఆర్ఎస్ పార్టీకి ఓటెయ్యాలి,కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధి జరగదని అన్నారు,గతంలో సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడు మున్సిపాలిటీలు ఎంతగానో అభివృద్ధి చెందాయని అన్నారు, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న మున్సిపాలిటీల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడేనని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరి బండి సురేష్ బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు పెద్ద సైదులు, డిసిసిబి మాజీ డైరెక్టర్ దొండపాటిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు నాగండ్ల శ్రీధర్, కడియం వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ చిన్నబోయిన సైదులు, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయ బాబు, మాజీ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుర్రం మార్కండేయ, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కె.ఎల్.ఎన్.రెడ్డి, ఇంజమూరి రాములు, మన్సూర్ అలీ, మర్రు శ్రీనివాసరావు, చిట్యాల శీను, ఇనపాల పిచ్చిరెడ్డి, జిలకర రామస్వామి, వినాయకరావు, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 29న సోమప్పలో బహిరంగ వేలం పాట

నేరేడుచర్ల జనవరి 22 ప్రభాతవా ర్త



నేరేడుచర్ల మండలంలోని చారిత్రాత్మక సోమప్ప దేవాలయంలో మహాశివరాత్రి పండగ సందర్భంగా ఈ నెల 29న మధ్యాహ్నం రెండు గంటలకు టెంకాయలు, లడ్డు పులిహోర, కొబ్బరి చిప్పల సేకరణ, సైకిల్ స్టాండుల విక్రయం వినియోగం కోసం ఆలయ ఆవరణలో బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ మేనేజర్ కొంకపాక మృత్యుంజయ శాస్త్రి ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణలు గురువారం తెలిపారు, బహిరంగ వేలం పాటలో పాల్గొనేవారు టెంకాయల అమ్మకానికి 10000 రూపాయలు, లడ్డు పులిహోరకు 5000 రూపాయలు, సైకిల్ స్టాండ్ కు 2000 రూపాయలు డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని, సరైన పాట రానిచో వేలంపాట రద్దు పరిచే అధికారం ఆలయ అధికారులకు ఉందని, ఆసక్తి గలవారు పాల్గొని బహిరంగ వేలంపాటను విజయవంతం చేయాలని కోరారు

# భీమలింగేశ్వర స్వామి దేవాలయ భూముల కౌలు ఖరారు



**హుజూర్ నగర్ టౌన్, జనవరి 22, ప్రభాత వార్త :** హుజూర్ నగర్ పట్టణంలో ని శ్రీ పార్వతీ భీమలింగేశ్వర స్వామి దేవస్థాన భూముల మూడు సంవత్సరముల కౌలు పెంపు విషయమై గురువారం దేవా లయంలో దేవాదాయ శాఖ అధికారులు రైతులతో సమీక్షా సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా 202526, 202627, 202728 సంవత్స రాలకు సంబంధించి దేవాదాయ శాఖ ఉన్నతాధికా రుల ఆదేశాల మేరకు మొదటి రెండు సంవత్సరములు గతంలో ఇచ్చిన కౌలు రూ 5 వేల నుంచి 8 వేలకు పెంచడంతోపాటు అలా గే మూడో సంవత్సరం రూ 8 వేల 5 వందలు చెల్లించే విధంగా కౌ లు ఖరారు చేయడం జరిగింది ది. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కే.భాస్కర్, దేవాదాయ శాఖ అధికారులు సంతోష్ రెడ్డి, లక్ష్మణరావు ఆలయ కార్యనిర్వ హణాధికారి గుజ్జుల కొండారెడ్డి , కౌలు రైతులు పాల్గొన్నారు

## హుజూర్ నగర్ వార్త

# జాన్ పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవానికి పటిష్ట భద్రత

జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్



**పాలకవీడు జనవరి 22, ప్రభాతవార్త** జాన్ పహాడ్ దర్గా ఉర్సు ఉత్స వాల సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్, ఉత్సవం జరిగే ప్రాంతాన్ని పరిశీలించారు, దర్గాను సందర్శించి ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పటిష్ఠమైన భద్రత ఏర్పాట్లను చేస్తున్నాము అని తెలిపినారు, సోదరభావం తో కలిసిమెలిసి ఉత్సవం నిర్వహించుకోవాలని కోరినారు. దర్గా, వాహనాల పార్కింగ్ స్థలాలు, ఉత్సవ ప్రాంతంలోకి వచ్చిపోయే మార్గాలు లను ఎస్పీ, పరిశీలించడం జరిగినది. ఉత్సవ ప్రాంతంలో 65 సీసీ కెమెరాలతో ఉత్సవం పర్యవేక్షణ చేయడం జరుగుతుంది అని అన్నారు. వాహనాలు రద్దీ వల్ల భక్తులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ రెగ్యులేషన్ చేస్తూ, పార్కింగ్ పాయింట్ లు ఏర్పాటు చేయడం జరిగినది, భక్తులకు ఇబ్బందులు కలగకుండా రక్షణ కల్పిస్తూ బందోబస్తు నిర్వహించాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్ళాలని అధికారులను ఆదేశించారు. బందోబస్తు పర్యవేక్షణకు అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి ని నియమించడం జరిగినది అని తెలిపినారు.ఎస్పి, వెంట అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిఎస్పీ శ్రీనివాస్, హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు, మునగాల, సిఐ, రామకృష్ణారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్సై కోటేష్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బాల రామ విగ్రహా ప్రతిష్ట చారిత్రాత్మకం

హుజూర్ నగర్ టౌన్, జనవరి 22, ప్రభాతవార్త :



అయోధ్యలో బాల రాముడి విగ్రహం దేవాల య నిర్మాణం దేశ చరిత్రలో చారి త్రాత్మకమైన ఘట్టమని పలువు రు రామభక్తులు, వాసవి క్లబ్ నిర్వాహకులు అన్నారు. వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ లెజెండ్ ల ఆధ్వర్యం లో గురు వారం అయోధ్య బాలరాముడు విగ్రహా ప్రతిష్ట పూర్తయి 3 సంవ త్సరాలు అయిన సందర్భంగా హుజూర్ నగర్ పట్టణ పురవీధు ల్లో కాషాయ జెండాలతో సంఘీ భావయాత్ర నిర్వహించారు. అనంతరం రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జెడ్ సి కరాలపాటి పాపారావు ఆర్ సి ఉప్పల రామ నరేష్, వాసవి క్లబ్ అధ్యక్షులు వీరవెల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేశ్వర్లు కోశాధికారి క్నాళగి నరసింహా రావు జెడ్ సి పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటే శ్వర్లు, వాసవి క్లబ్ అధ్యక్షులు పెనుగొండ భాగ్య లక్ష్మి, కోశాధి కారి వెచ్చ శ్యామల మాధవ్ నీరుమళ్ళ నరసింహారావు కంది బండ నరసింహారావు రేపాల వెంకన్న, నాని సతీష్, బూరుగు శీను అంజి, గోపి, సత్యనారా యణ చిరంజీవి మోనిక అపర్ణ స్రవంతి, విజయలక్ష్మి అనంత లక్ష్మి, తేజ మోనిక, పావని, వర లక్ష్మి, పావని శృతి తదితరులు పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో భక్త మార్కండేయని పల్లకి సేవ



**రాజాపేట జనవరి 22 ప్రభాతవార్త**

పద్మశాలి కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ భక్త మార్కండేయుని జయంతి పురస్కరించుకొని బుధవారం రాత్రి రాజపేట పట్టణ కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ, పద్మశాలి సంఘం వారు పల్లకి సేవా కార్యక్రమం నిర్వహించారు. శ్రీ భక్త మార్కండేయని కొలుస్తూ భజనలు భక్తి గీతాలు ఆలపిస్తూ గ్రామంలో ప్రధాన వీధుల గుండా పల్లకి సేవను నిర్వహించగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అంతకుముందు శ్రీ భక్త మార్కండేయ స్వామి వారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు జండా ఆవిష్కరణ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా భక్తి పాటలు పాడుతూ భజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిన్నం వెంకటరమణ, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆడెపు శ్రీశైలం, రాజాపేట సంఘం గౌరవ అధ్యక్షుడు ఆడెపు లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు బిర్రు బాలకిషన్, ఆడెపు రాజు, ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల సాయికృష్ణ, సహాయ కార్యదర్శి గర్దాసు శ్రీశైలం, కోశాధికారి చించు నారాయణ, కమిటీ సభ్యులు పొట్టబత్తిని వెంకటేశం, నాయకులు ఆడెపు పాండరి, పొట్టబతిని నరేందర్, ఆడెపు గణేష్, శేఖర్, సకినాల లక్ష్మణ్, ఉపేందర్, శ్రీనివాసులు, చిరంజీవిలు, ఆడెపు రమేష్, వెంకన్న, ఉపేందర్, చిన్నం సంతోష్ కుమార్, బిర్రు శ్రీనివాసులు, సురేష్ బాబు, సామల సురేష్, పొట్టబత్తిని చంద్రమోళి, గొట్టిపాముల వంశీకృష్ణ మహిళలు పాల్గొన్నారు.

# అయోధ్య బాలరాముని విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవ వేడుకలు..

## నేడు శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం

**రాజాపేట జనవరి 22 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన రాజాపేట లోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో గురువారం రెండవ రోజు అయోధ్య బాల రాముని విగ్రహ ప్రతిష్ట ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా కొనసాగాయి. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆలయ ట్రస్ట్, అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని చేపట్టారు. మూల మూర్తులకు శతఘటభిషేకాన్ని సాంప్రదాయబద్ధంగా జరిపారు. శాస్త్రక్తంగా జరిగిన ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు రితిక, ఉప్పల రమేష్ స్వప్న, ఇమ్మడి శ్రీనివాసులు శ్రీదేవి, బెజుగం నాగభూషణం, బుడమ సత్యనారాయణ, ఉప్పల శ్రీనివాసులు,





జై శ్రీమన్నారాయణ భక్త బృందం, ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ చే పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. 108 కళాశాలతో ప్రధాన వీధులలో ఊరేగింపు, ఆలయ ప్రదక్షిణ శ్రీరామ నామస్మరణతో కొనసాగింది. పవిత్ర జలాలతో శ్రీకృష్ణుడు, శ్రీరాముడు, సాయిబాబా మూలమూర్తులకు అభిషేకాలు భక్తులు స్వయంగా చేశారు. అనంతరం ఆవాహిత దేవతా పారాయణం, జై శ్రీమన్నారాయణ భక్తబృందం చే విష్ణు సహస్ర పారాయణం జరిగింది. ఆలయ వార్షికోత్సవం పురస్కరించుకొని నేడు శుక్రవారం వసంత పంచమి శ్రీ సీతారామచంద్రస్వామి వార్ల శాంతి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం, పూర్ణాహుతి, వేద ఆశీర్వచనం, తీర్థప్రసాద వినిమయం, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. మూడు రోజుల కార్యక్రమాల సందర్భంగా ఆలయాన్ని పూలమాలలతో పచ్చని తోరణాలతో అందంగా అలంకరించారు.

## చిన్న మేడారం జాతర కోసం సమన్వయంతో పనిచేయాలి.



**రాజాపేట జనవరి 22 ప్రభాతవా**

లక్షలాది మంది భక్తులు హాజరయ్యే రాజపేట మండలం చిన్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతర విజయవంతమయేందుకు అనుబంధ శాఖల సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని యాదగిరిగుట్ట రూరల్ సిఐ మాదాసు శంకర్ గౌడ్ కోరారు. గురువారం రాజాపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో చిన్న మేడారం జాతర విజయవంతం కోసం సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో సిఐ పాదాసు శంకర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ తగు సూచనలు ఇచ్చారు. ఈనెల 27వ తేదీ నుండి 31వ తేదీ వరకు జాతర కొనసాగుతుందని సమీప జిల్లాల భక్తులు కూడా అధిక సంఖ్యలో హాజరుకానున్నారని తెలిపారు. ఎప్పటికప్పుడు అధికారులు విధులను నిర్వర్తిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు అసౌకర్యాలు కలగకుండా చూడాలని కోరారు. జాతర నిర్వాహకులు రెండు గ్రామాల సర్పంచులతో కలసి భక్తులకు సదుపాయాలు కల్పించాలన్నారు. తహసిల్దార్ వల్లపు ప్రదీప్, ఎంపీడీవో నాగవేణి, తుర్కపల్లి ఎస్సై తక్యద్దీన్ ,మోట కొండూరు ఎస్సై అశోక్, ఎస్ ఐ ప్రకాష్, ఆర్ ఐ నరసింహులు, డాక్టర్ ఆమోస్, ఆర్టీసీ అధికారులు ఎల్లయ్య, కుర్రారం సర్పంచి బొడ్డు భాస్కర్, బూర్గుపల్లి సర్పంచి చింతల సంపత్, జాతర ఆర్గనైజర్లు ఆలయ పూజారి పరిసర గ్రామాల సర్పంచులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బైకును ఢీ కొట్టిన కారు, ఇద్దరు మృతి

**ఆలేరు, జనవరి 22, ప్రభాతవార్త :**





బైకును కారు ఢీకొట్టడంతో ఇద్దరు మృతి చెందిన సంఘటన ఆలేరు పట్టణ కేంద్రంలో బుధవారం రాత్రి జరిగింది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జనగామ వికాస్ నగర్ కు చెందిన వట్టి నితిన్ రెడ్డి (28), మహమ్మద్ సీజాహిద్లు ఆలేరు నుండి జనగామ వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వెనక నుండి కియా కారు అతివేగంగా అజాగ్రత్తగా ఢీకొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయి సంఘటన స్థలంలో మృతి చెందినట్లు ఎస్ హెచ్ ఓ యాలాద్రి తెలిపారు నిందితుడు పవన్ కళ్యాణ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. మృతదేహాను పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు

## ప్రజాసమస్యల పరిష్కారంలో పత్రికలు కీలకం: ఎస్సై అశోక్

**మోటకొండూర్, జనవరి 22, ప్రభాతవార్త:**

ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకొచ్చి పరిష్కరించేందుకు పత్రికల పాత్ర కీలకమని మోటకొం డూరు స్థానిక ఎస్సై దేశెట్టి అశోక్ అన్నారు.గురువారం వార్త తెలుగు జాతీయ దినపత్రిక యాజమాన్యం రూపొందించిన 2026 నూతన క్యాలెండర్ ను మండల కేంద్రంలో ఆయన ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా ఎస్సై అశోక్ మాట్లాడు తూ ప్రజలకు, ప్రభు త్వానికి వారధిగా పత్రికలు కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు. పత్రికలు కేవలం వార్తలను అందిం చడమే కాకుండా సమాజంలోని సమస్య లను పరిష్కరించడం లో విజ్ఞానాన్ని పెంపొం దించడంలోప్రజాస్వామ్య విలువలను నిల బెట్టడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రజలసమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్న జర్నలిస్టు లకు సహాయ సహకా రాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సంతోష్ రెడ్డి, వెంకటేష్, యాదగిరి, భరత్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.




## అభివృద్ధి చేస్తా,ఆశీర్వదించండి

**ఆలేరు, జనవరి 22, ప్రభాతవార్త:**

సేవకునిగా ఉంటూ బహదూర్‌పేటను అభివృద్ధి చేస్తానని, తనకు అవకాశం ఇవ్వాలని ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్‌పేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంగడి ఆంజనేయులు ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిపై ఓటమి చెందినప్పటికీ, గత ఆరు సంవత్సరాలుగా ప్రజల మధ్యే ఉంటూ అంగడి చేయూత ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు అండగా నిలిచి ఆర్థిక సహాయాలు, బియ్యం పంపిణీలు చేశానన్నారు. ఇటీవల విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో నివాసం కోల్పోయిన బాధితురాలికి ఆర్థిక సహాయం అందించామని గుర్తు చేశారు.ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సహకారంతో బహదూర్‌పేటలో ఇందిరమ్మ ఇళ్లు 19,రేషన్ కార్డులు120,గృహ జ్యోతి 210,సీఎం రిలీఫ్ ఫండ్ 50, కిష్టారెడ్డి కాలనీ, న్యూ శాంతినగర్, వడ్డెర బస్తి ప్రాంతాల్లో సీసీ రోడ్లు,మహిళలకు బతుకమ్మ ఘాటు వంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యాయని తెలిపారు. ఆలేరు మున్సిపాలిటీ నుంచి బహదూర్‌పేటను తొలగించి ప్రత్యేక గ్రామపంచాయతీగా గుర్తిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని, ఆ హామీ నెరవేర్చే వరకు నిరంతరం కృషి చేస్తానని అంగడి ఆంజనేయులు స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో కౌన్సిలర్ గెలిపించాలని కోరుతూ ఆకాంక్షించారు.

## చేనేత ఋణాల మాఫీకి హామీ



**ఆలేరు, జనవరి 22, ప్రభాతవార్త:**

చేనేత కార్మికులపై ఉన్న ఋణాలను వెంటనే మాఫీ చేయాలంటూ ఆలేరు మాజీ సర్పంచ్ చింతకింది మురళి ఆధ్వర్యంలో చేనేత నాయకులు చేనేత జౌలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలను కలసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జనం టీవీ శంకర్, బీజన భాస్కర్, రచ్చ హన్మంతు, ఎలగందుల యాదగిరి, చింతకింది సిద్ధులు, గుండ్ల శ్రీనివాస్ తదితర చేనేత నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందిస్తూ, చేనేత కార్మికుల కష్టాలను ప్రభుత్వం గుర్తించిందని పేర్కొంటూ తక్షణమే ఋణాల మాఫీకి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ ప్రకటనతో చేనేత కార్మికుల్లో ఆశాభావం నెలకొంది

## నల్గొండ ఆర్టిజన్ ఆత్మగౌరవ సమ్మేళనానికి బయలుదేరిన నాయకులు

**రాజాపేట జనవరి 22 ప్రభాతవార్త.**

ఉమ్మడి నల్లగొండ ఆర్టిజన్ ఆత్మగౌరవ సమ్మేళనానికి, టీవీ ఏఈ జేఏసీ, తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ బొక్క పాండర్ రెడ్డి, రాష్ట్ర కో చైర్మన్, యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు, ఇంజ మహేష్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టీసీను కార్మికులకు విద్యారత భట్టి కన్వెన్షన్ చేయాలని, విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు, ఏపీ ఎస్ ఈ బి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల వెంకటేష్, దొమ్మాటి రమేష్, దత్రపు భాస్కర్, యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్టిజన్ నాయకులు బయల్దేరారు.



## వెలిశాలలో సమస్యలపై గ్రామసభ నిర్వహించిన సర్పంచ్.

**తిరుమలగిరి జనవరి 22 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామంలో సర్పంచ్ కుంభం మంజుల సతీష్ గౌడ్ అధ్యక్షతన గురువారం నాడు గ్రామ సభ నిర్వహించడం జరిగింది, ఈ సమావేశానికి గ్రామ సెక్రటరీ భీమ్జా గ్రామ



వర్డ్ మెంబెర్స్, హైస్కూల్ హెడ్ మాస్టర్ అశోక్ రెడ్డి ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ అంగన్వాడీ టీచర్ లు హాజరై వెలిశాల గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిచే విధంగా అందరి సలహా సూచనలతో ముందుకు పోతామని ఆ గ్రామ సర్పంచ్ మంజుల తెలిపారు గ్రామ అభివృద్ధి కొరకు పెద్దల సహకారం తీసుకొని ముందుకు పోదామని ఆమె అన్నారు గ్రామ అభివృద్ధి కొరకు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు వారి సలహా సూచనలు ఇచ్చి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కొండలో సీఎం కప్ క్రీడలు ప్రారంభించిన సర్పంచ్.

**తిరుమలగిరి జనవరి 22 ప్రభాత వార్త.**

తిరుమలగిరి మండలంలోని తాటిపాముల క్లస్టర్ పరిధిలోని గ్రామ పంచాయతీ లకు జడ్పీహెచ్ఎస్ తొండ గ్రామంలో సీఎం కప్ 2025



26 క్రీడాలను తొండలో మండల విద్యాధికారి ఐ శాంతయ్య మరియు గ్రామసర్పంచ్ భాషమళ్ళ స్వాతి భాస్కర్ గురువారం నాడు ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని విద్యతోపాటు క్రీడలు కూడా ముఖ్యమని వారన్నారు చదువుతోపాటు క్రీడలకు కూడా విద్యార్థులు సమయం కేటాయించాలని ప్రతి క్రీడల్లో రాణించి మన మండలం జిల్లా రాష్ట్రం పేరులను నిలబెట్టాలని వారన్నారు ఈ కార్యక్రమంలో ,గ్రామ సెక్రటరీ యాకుబ్ రెడ్డి ,వ్యాయమ ఉపాధ్యాయులు,మహేష్, రాజీవ్, వెంకట్,ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసిన సర్పంచ్ .

**తిరుమలగిరి జనవరి 22 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండలంలోని గుండెపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గుండెపురి సర్పంచ్ కొమ్ము సోమన్న పాఠశాలన సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం విద్య పరిణామాలు అందించాలని సూచి ంచారు తదనంతరం ఉపాధ్యాయులతో విద్య యొక్క సమీక్ష సమా వేశం నిర్వహించి విద్యార్థులకు వినూత్నంగా. బ్యాడ్ బెంచ్ విధానము కాకుండా యు ఆకారంలో విద్యార్థులను కూర్చోబెట్టి విద్య అందించాలని ఉపాధ్యా యులను కోరారు విద్యార్థుల యొక్క విద్య నైపుణ్యాన్ని వెలికి తీయడానికి



చిన్న టెస్ట్ పెట్టడం జరిగింది విద్యను విద్యార్థులకు అనుకూలంగా బోధించాలని ఉపాధ్యాయులను కోరాడు అనంతరం విద్యార్థులు కలిసి మధ్యాహ్న భోజనం తిన్నాం మేము ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యా యురాలు పద్మావతి మరియు ఉపాధ్యాయులు గ్రామపంచాయతీ కరోబార్ సైదులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరిలో రోడ్డు భద్రత మాస ఉత్సవాలు.

**తిరుమలగిరి జనవరి22 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండల కేంద్రంలోని పోలీస్ ఆధ్వర్యంలో గురువారంనాడు రోడ్డు భద్రత మాసోత్సవాలలో నిర్వహించారు భాగంగా చేపట్టినటువంటిఅలైవ్అరైవ్ కార్యక్రమంలో తిరుమలగిరి మండలం కేంద్రం లో నాగారం సిఐ నాగేశ్వరరావు తుంగతుర్తి సిఐ మరియు రెండు సర్కిల్



పోలీసు అధికారులు మరియు సిబ్బంది ఆధ్వర్యంలో అన్ని రాజకీయ సంఘాలు, స్థానిక పెద్దలు, వివిధ శాఖల అధికారులు మరియు సిబ్బంది , యువత మరియు విద్యార్థినీ విద్యార్థులు లతో ర్యాలీ నిర్వహించి అనంతరం వారితో సమావేశం నిర్వహించి అవగాహన అవగాహన కల్పించారు రోడ్డుపై వచ్చే ప్రతి వాహనదారుడు ఎలిమెంట్ పెట్టుకొని మోటార్ వెహికల్ నడిపించాలని అన్నారు కారు నడిపే ప్రతి వ్యక్తి సీటు బెల్టు పెట్టుకొని కారు డ్రైవింగ్ చేయాలని వారు సూచించారు తుంగతుర్తి నాగారం సిఐలు మరియు అర్వపల్లి నాగారం నూతనకల్ మద్దిరాల తుంగతుర్తి తిరుమలగిరి ఎస్సై ఆధ్వర్యంలో పాల్గొని సమావేశం నిర్వహించారు.

## రథసప్తమి ఏర్పాట్లను పరిశీలించిన సీఐ, ఎస్ఐ

**జాజిరెడ్డిగూడెం, జనవరి 22 (ప్రభాత వార్త):**

ఓం నమో భగవతే సూర్యయనమః అఖండ జ్యోతి స్వరూప శ్రీ



సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో ఈనెల 25 ఆదివారం రథసప్తమి వేడుకలు జరగనున్న నేపథ్యంలో బుధవారం నాగారం సీఐ నాగేశ్వరావు, అర్వపల్లి ఎస్ఐ సైదులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ ప్రాంగణంలో చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, భద్రత, రాకపోకలు, క్రమశిక్షణ అంశాలపై నిర్వాహకులకు సూచనలు చేశారు.

## బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం.

**తిరుమలగిరి జనవరి 22 ప్రభాతవార్త.;;**

తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా పదో వార్డు ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో 15 వార్డులకు 15



వార్డులు బిఆర్ఎస్ అభ్యర్థులు కైవసం చేసుకోవాలని ఆయన అన్నారు గత 15లలో తుంగతుర్తి నియోజకవర్గం గాదరి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధిలో జరిగాయని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పదో వాడు ఇంచార్జిగా విచ్చేసిన అర్వపల్లి మండల పార్టీ అధ్యక్షులు గుండ గాని సోమేష్ గౌడ్ మరియు తిరుమలగిరి మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు పాషా 11వ వార్డు అధ్యక్షులు వేల్పు లింగయ్య 14 వ వార్డు అధ్యక్షులు సందీప్ పదో వార్డు అధ్యక్షులు చిలక లింగయ్య ముఖ్య నాయకులు యాకుబ్ కాశీమ్ విజయ్ రమేష్ లింగన్న లింగయ్య సుభాష్ మధు లింగయ్య సాగర్ యాకయ్య హరి సింగ్ రామ్సింగ్ నరసయ్య నరసింహ శ్రీను యాకన్న పరశురాం తదితరులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.




## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం.

**కర్ల రాజేష్ లాక్ ప్ డెత్ కు ప్రధాన కారకులైనాటి చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డినివెంటనే సస్పెండ్ చేసి సర్వీసు నుంచి తొలగించి హత్య కేసు నమోదు చేయాలనిప్రధాన రాజకీయ పార్టీలు సామాజిప్రజా సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు డిమాండ్**

**తిరుమలగిరి జనవరి 22 ప్రభాతవార్త.**

పోలీసుల చిత్రహింసల వల్ల లాకప్ డెత్ కు గురి అయిన కోదాడ పట్టణ కేంద్రానికి చెందిన కర్ల రాజేష్ మృతికి ప్రధాన కారకుడు అయిన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేసి సర్వీస్ నుంచి తొలగించి హత్య కేసు నమోదు చేసి వెంటనే రిమాండ్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం నాడు శఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈసమావేశానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కందుకూరి సోమన్న మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎల్సోజు దీని దయాల్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు త న్నీరు రాంప్రభు సామాజిక ఉద్యమ నాయకులు టిఆర్ఎస్ జిల్లా నాయకులు కందుకూరి ప్రవీణ్ రజక సంఘం మండల అధ్యక్షుడు పులిమామిడి సోమన్న ఎం సి పి ఐ మండల కార్యదర్శి నలుగురు రమేష్ మాట్లాడుతూ కోదాడలో లాకప్ డెత్ కు గురైన కర్ల రాజేష్ హత్యకు ప్రధాన కారకులైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా నాట్ డిఎస్పి శ్రీధర్ రెడ్డి సస్పెండ్ చేయకుండా కేవలం ట్రాన్స్ఫర్ చేసి ప్రతాప్ లింగం అనే కోదాడ సిఐ సస్పెండ్ చేయడం అంటే ఇది ముమ్మాటికీ కులతత్వమేనని విమర్శించారు హత్యలో ఏ వన్ గా ఉన్నసురేష్ రెడ్డి మీద ఇతర శాఖల అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాది ఉద్యమ కార్యాచరణలో తామంతా ఫిబ్రవరి 5న చలో కలెక్టరేట్ కార్యాలయం ముందు మహాధర్నా కార్యక్రమంలో ఫిబ్రవరి 2న తిరుమలగిరిలో జరిగే ఎమ్మార్పీఎస్ బహిరంగ తోపాటు జరిగే ప్రతి కార్యక్రమంలో ప్రత్యక్ష పోరాటంలో భాగస్వామ్యం అవుతామని తెలిపారు. ప్రభుత్వాలు పోలీసు యంత్రాంగం రాజ్యాంగబద్ధంగా చట్టబద్ధంగా వ్యవహరించాలని శిక్షలు కోర్టుల ద్వారా నిర్ణయాలు జరగాలని పోలీసులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని దళితులను ఇతర అణగారిన వర్గాలను అక్రమ కేసులు పెడుతూ హత్యలు చేస్తే చట్టబద్ధంగా ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడుతామని తెలిపారు నేరం చేసిన వారు ఎవరైనా చట్టపరంగా శిక్షలు ఎదుర్కోవాల్సిందేనని తెలిపారు. ఈకార్యక్రమంలో జై భారత్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దుస్సా రామ్మూర్తి .వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల వెంకన్న.బీసీ సంఘం బీసీ సంఘం జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మంగారు. రజక సంఘం మండల కార్యదర్శి పులిమామిడి బిక్షం. వడ్డెర సంఘం మండల అధ్యక్షులు ముద్దంగుల యాదగిరి గిరిజన సంఘం మండల నాయకులు భూక్య విజయ నాయక్ఎమ్మార్పీఎస్ తిరుమలగిరి మున్సిపాలిటీ నాయకులు కందుకూరి మల్లయ్య గద్దల అనుదీప్ బోడ సాయి మల్లెపాక అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల భద్రతనే పోలీస్ బాధ్యత : ఎస్సై దేశెట్టి అశోక్



**మోటకొండూర్, జనవరి 22, ప్రభాతవార్త:**

ప్రజల భద్రతనే పోలీస్ బాధ్యత అని స్థానిక ఎస్సై దేశెట్టి అశోక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సైబర్ నేరాల పై ప్రజలకు అవగాహన కల్పించారు.మహిళల పై జరిగే అఘాయిత్యా లు, చైన్ మ్యాచింగ్, బాలిక సంరక్షణ, ఫోక్సో చట్టం, సైబర్ క్రైం, రహదారి భద్రతా నియమాలు, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల పై అవగాహన కల్పించారు. .ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే లింకులపై క్లిక్ చేసేటపుడు, డౌనలోడ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని వివరించా రు.ప్రజలు ఎలాంటి ఆపదలో ఉన్న పోలీసు శాఖకు సమాచారం ఇవ్వాలని కోరారు. యువత టు వీలర్ పై ప్రయాణించేటప్పుడు హెల్మెంట్ ను వాడాలని యువత కు సూచించారు.చెడుఅలవాట్లు,మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆదర్శంగానిలువాలన్నారు. ప్రజలకు ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కానీ, 100 కానీ ఫోన్ చేస్తే అందుబాటులో ఉండి న్యాయం చేస్తామని అన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ ద్వారా ప్రజలు అందరూ సేవలు వినియోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతుల ఎల్లారెడ్డి, బాల్ద లింగం, అనంతుల నర్సి రెడ్డి, పులగం అంజిరెడ్డి, బాల్ద రామకృష్ణ, గడ్డం పద్మారెడ్డి,వంగపల్లి మహేందర్, భూమండ్ల ఇస్తారి, శ్రీశైలం, నాగచందర్, పోలీస్ సిబ్బంది, సంతోష్ రెడ్డి, వెంకటేష్, యాదగిరి, భరత్,గ్రామ ప్రజలు, యువకులు,మహిళలతదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబ సభ్యులకు బియ్యం అందజేత



**మోటకొండూర్, జనవరి 22, ప్రభాతవార్త:**

మండలంలో ని కాటేపల్లి గ్రామంలో ఇటీవల పచ్చిమట్ల లక్ష్మమ్మ, పడకంటి నరసింహా చారి మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలో ల చొప్పున బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, కాటేపల్లి వార్డు సభ్యులు గందమల్ల మధు, నర్సింహ, శ్రీను,పల్లపు నరేందర్,నాయకులు పచ్చిమట్ల మహేష్, వల్లాల బీమేష్, గడ్డం పద్మారెడ్డి,ఏనుగు సుదర్శన్ రెడ్డి,ఏనుగు రాంరెడ్డి, బండి ఉప్ప లయ్య, గందమల్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం మహాసభలను జయప్రదం చేయాలి

**మునగాల, జనవరి 22, ప్రభాతవార్త :**



అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) 14వ జాతీయ మహాసభలు ఈనెల 25 నుంచి 28 తేదీల లో హైదరాబాదులో జరుగు మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర ఐద్వ రాష్ట్ర కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి మహిళలకు పిలుపునిచ్చారు. గురువారం సుందరయ్య భవనంలో బచ్చలకూర మంగమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఐద్వా మండల కమిటీ సమావేశం లో ఆమె మాట్లాడుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా 14వ జాతీయ మహాసభల సందర్భంగా ఈ నెల 25 న హైదరాబాదు లో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని ఈ మండలం నుండి ఇంటికో మహిళా ఊరుకో బండి తరలి రావాలని కోరారు .నాలుగు రోజులపాటు జరుగుతాయని దేశవ్యాప్తంగా సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ మహిళా ఉద్యమాలకు దిశనిర్దేశం చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఐద్వా మండల అధ్యక్షురాలు బచ్చలకూర మంగమ్మ, ఎస్కే ఖాజా బి, ఝాన్సీ, ఈదమ్మ, తదితరులు పాల్గొన్నారు

## మైనర్లు బైక్స్ నడుపకూడదు... జిల్లా రవాణా అధికారి సాయికృష్ణ

**ఆలేరు, జనవరి 22,ప్రభాతవార్త:**



మైనర్ తీరని బాలబాలికలు ద్విచక్ర వాహనాలు నడపకూడదని జిల్లా రవాణా అధికారి శ్రీ సాయికృష్ణ అన్నారు. గురువారం ఏ.ఎన్.ఆర్. గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన రోడ్డు భద్రతా అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడిపితే వారిపై అలాగే వారి తల్లిదండ్రులపై కఠిన చర్యలు తప్పవు అంటూ హెచ్చరిక చేశారు. రోడ్డు నియమాలు అందరూ కచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు. హెల్మెట్ లేకుండా బైక్ నడపడం, సీట్ బెల్టు పెట్టుకోకుండా, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. అధిక వేగం, ముందున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేయడం వంటి తొందరపాటు వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆయన చెప్పారు. విద్యార్థులు, యువతీయువకులు, తల్లిదండ్రులు రోడ్డు నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణాలు చేయాలని ఆయన సూచించారు. విద్యార్థులందరితో రోడ్డు నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ హర్షవర్ధన్ రెడ్డి, ఆలేరు ఎస్సై వినయ్, శ్రీ రామకృష్ణ విద్యాలయం కరస్పాండెంట్ బండిరాజుల శంకర్, ఎవరెస్ట్ హైస్కూలు కరస్పాండెంట్ మిట్టపల్లి విజయ్ కుమార్ వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ హయాంలో ఆలేరును అభివృద్ధి చేశాను.



**ఆలేరు, జనవరి 22 ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ హయాంలో ఆలేరును మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని ఆలేరు మునిసిపల్ మాజీ చైర్మన్ వస్పర్ శంకరయ్య అన్నారు గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మహిళా సంఘాల వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీకి హాజరైన సందర్భంగా ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధి చేయలేదని ఆరోపించడం అవాస్తవమని అన్నారు. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హయాంలో సెంట్రల్ లైటింగ్, మెయిన్ రోడ్ డ్రైనేజ్, పచ్ బాల్, ఇంటిగ్రేడ్ మార్కెట్, పలు వార్డు లలో సీసీ రోడ్లు 35 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానని, ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నాయకులకు కళ్ళు లేని కబోదిలా మాట్లాడుతున్నారని విమర్శించారు. శంకరయ్య అంటే భయం వేస్తుందని, ఎవరి భూమి అన్యాయంగా గుంజుకోలేదని, దేనికైతే దానికి సిద్ధంగా ఉన్నానని మీరు సిద్ధమని సవాల్ విసిరారు. కరోనా కష్టకాలంలో ప్రజల వెంట ఉంటూ సేవ చేశానని గుర్తు చేశారు.మున్సిపాలిటీ ఎన్నికలో బి ఆర్ ఎస్ పార్టీ 12 సీట్లను కైవసం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు.ఈ కార్యక్రమం లో జెల్లీ నర్సింహులు, మాజి డైరెక్టర్ పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, జుకంటి ఉప్పలయ్య, గోరె మియా,చీమ్మి శివమల్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిషనర్‌గా శ్రీనివాస్

**ఆలేరు, జనవరి 22, ప్రభాతవార్త:**



ఆలేరు మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా కే. శ్రీనివాస్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. హుజూర్‌నగర్ నుండి ఆలేరు మున్సిపాలిటీకి బదిలీపై ఆయన నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆలేరు మున్సిపల్ పట్టణ అభివృద్ధికి ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జగన్మోహన్, యాదగిరి, జైన్, పరమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలను అభివృద్ధి పదంలో నడిపించాలి



**నిడమనూరు ప్రభాతవార్త జనవరి22**

నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని హాలియా సీఐ దేవి రెడ్డి సతీష్ రెడ్డి మరియు ఎంపీడీవో హిమబిందు అన్నారు. గురువారం నిడమనూరు మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పలువురు సర్పంచులను శాలువాలతో సత్కరించి మాట్లాడారు. సర్పంచులు తమ గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి పథం వైపు తమ గ్రామాలను నడిపించాలని కోరారు. అనంతరం సర్పంచులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అంకత్ సత్యం, నిడమనూరు ఎస్సై ఉప్పు సురేష్,ఎంపీవో లింగయ్య ఎంఈఓ వెంకన్న నాయక్,ఏఈలు శరత్, సాయి ప్రసాద్, ప్రవీణ్ రాజ్, సర్పంచులు సుగుణ లోహిత్ రెడ్డి , బైరెడ్డి వల్లబ్ రెడ్డి,చిత్రం సంతోష్ కుమార్, సలి కంటి పద్మ సత్యం, బుర్రి వెంకటేశ్వర్లు,బుర్రి, స్వాతి పరమేష్, గోగు ల సుజాత నాగయ్య, పాక లింగ య్య, కిషోర్, ముత్యాల రాంబాబు, కురుమేటి వసుమతి నరసింహ, బొమ్మనబోయిన సత్యనారాయణ, చరక సంధ్య శ్రీను, సింగం చంద్రయ్య,రూపని పుష్ప లత కృష్ణ, చేకూరి సూర్యనారాయణ, వట్టే లింగమ్మ,ఉన్నం చిన్న వెంకటేశ్వర్లు, రాజు, శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి:

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 22:**



విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని హాలియా ఎస్ఐ బండి సాయిప్రశాంత్ అన్నారు. గురువారం హాలియా పట్టణంలోని ఆకాంక్ష ఉన్నత పాఠశాల వార్షిక క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి హాజరై రిబ్బన్ కట్ చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వాన్ని ఇస్తాయని అన్నారు. తల్లిదండ్రులు చదువుపైనే ఒత్తిడి చేస్తున్నారని, క్రీడలను ప్రోత్సహించేందుకు పాఠశాల యాజమాన్యం ముందుకు రావడం అభినందనీయమన్నారు. అనంతరం జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని రాణించిన పవన్ కుమార్, భాను ప్రకాష్ లను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోదాల రవీందర్, డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబు, వైస్ ప్రిన్సిపాల్ యండి.కరీం, వ్యాయామ ఉపాధ్యాయుడు ఆవుల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## 29న వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 22:**

హాలియా మున్సిపాలిటీలోని శ్రీ శ్రీ శ్రీ గోవింద మాంబ దేవి సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 21 వ వార్షిక కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఈనెల 29వ తేదీన అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షులు చెన్నోజు మోహన చారి తెలిపారు. గురువారం ఆలయంలో వార్షిక కళ్యాణ మహోత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈనెల 28వ తేదీన సాయంత్రం మంగళ తోరణం, గణపతి పూజ, పుణ్య వాహచనం, కంకణాధారణ, అంకురారోహణ , మంత్ర పుష్పం, తీర్థ ప్రసాదాలు, 29వ తేదీన తెల్లవారుజామున 5 గంటలకు సుప్రభాత సేవ, 6 గంటలకు గణపతి పూజ, మూలవిరాటులకు పంచసూక్త పారాయణంతో పంచామృతాభిషేకం, బిందెతీర్థం, ఎదురుకోళ్లు, 7 గంటలకు కళ్యాణమూర్తులకు అభిషేకం, అనంతరం అంగరంగ వైభవంగా స్వామి వాళ్ళ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం, సాయంత్రం హాలియా పురవీధుల్లో కోలాటాల నడుమ స్వామి శోభాయాత్ర శోభాయానంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. హాలియా, పరిసర ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో స్వామి వార్ల కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో కార్పెంటర్ యూనియన్ అధ్యక్షుడు కాతోజు ఎల్లయ్య చారి, గోల్డ్ షాప్ అధ్యక్షుడు కటకం మురళి చారి, దేవాలయ అర్చకులు గొట్టేముక్కల నరసింహాచార్యులు, నా రోజు సత్తయ్య, కటకం శంభాయ చారి, మేలోజు శ్రీనివాస్ చారి, సొనగంటి సాగరాచారి, చేపూరి కొండల చారి, మేలోజు సత్యనారాయణ చారి, ఓరువాల నాగ చారి, బొడ్డుపల్లి బ్రహ్మాచారి, బొడ్డుపల్లి వెంకటాచారి, కొత్తోజు కృష్ణమాచారి, బొడ్డుపల్లి శంకరాచారి, ఓరువాల నారాయణ చారి, ముమ్మడి వెంకటాచారి, సొనగంటి రవి చారి, మద్దోదు బ్రహ్మాచారి, వంగాల శివకుమార్ చారి పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీసాయినాధుని పల్లకీసేవలు

మేళ్ళచెరువు జనవరి 22 ప్రభాతవార్త:



స్థానిక శ్రీషిర్డి సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భముగా పల్లకీ సేవలు, హారతులు, సహస్రనామార్చనలు, అభిషేకములు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, శ్రీ దత్తాత్రేయస్వామి వారికి, శ్రీ గణపతిస్వామివారికి అష్టోత్తరశతనామార్చనలు, విశేషపూజలు, అర్చనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధన శర్మ, శివధనుంజయ శర్మ, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన నాగరాజు

నేరేడుచర్ల జనవరి 22 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ గా చెన్నబోయిన నాగరాజు గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు, మున్సిపల్ ఎన్నికల లో భాగంగా మున్సిపల్ కమిషనర్ల బదిలీల లో అమరచింతలో మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న చెన్నబోయిన నాగరాజు నేరేడుచర్ల కమిషనర్ గా బదిలీ కాగా నేడు పదవి బాధ్యతలు చేపట్టారు, గతంలో ఇక్కడ పనిచేసిన యడవల్లి అశోక్ రెడ్డి హుజూర్ నగర్ కు వెళ్లారు

## బదిలీ అయిన కమిషనర్ అశోక్ రెడ్డికి ఘన సన్మానం

నేరేడుచర్ల జనవరి 22 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తూ బదిలీ అయిన యడవల్లి అశోక్ రెడ్డికి గురువారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయంలో పూల మాలలతో శాలువాలతో జ్ఞాపకాలతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అశోక్ రెడ్డి నేరేడుచర్ల గ్రామపంచాయతీ కార్యదర్శిగామున్సి పాలిటీ కమిషనర్ గా విశేషమైన సేవలందించారని, ఉత్తమ మున్సి పాలిటీ గా ఎంపిక కావడానికి ఆయన చేసిన సేవలు మరువలేనివి అని కొనియాడారు, సుదీర్ఘకాలంగా పనిచేసే శిష్ట సేవలు అందజేశారు అన్నారు, ఈ కార్యక్రమంలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, మేనేజర్ యాకూబ్ భాష,సీనియర్ అసిస్టెంట్ వెంకటరమణ, జూనియర్ అసిస్టెంట్ సాయి, మున్సిపల్ సిబ్బంది కాసాని శ్రీకాంత్, బుర్రి వెంకటేశ్వర్లు, జానీ వార్డు అధికారులు మెప్మా సిబ్బంది పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు

## మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్

హుజూర్ నగర్ టౌన్, జనవరి 22, ప్రభాతవార్త :



హుజూర్ నగర్ మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా ఆలేరు నుండి బదిలీపై వచ్చిన బి. శ్రీని వాస్ గురువారం మున్సిపాలిటీ కార్యాలయం లో పదవీ బాధ్యత లు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిం చేందుకు అన్ని పార్టీల నాయకులు, అధికారులు, ఓటర్లు సహకరిం చాలని కోరారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పచ్చదనం, పారిశు ద్ధం మెరుగుకై ప్రత్యేక కార్యా చరణ తో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భం గా ఆయన తెలిపారు.

# దివ్యాంగులకు యూడీఐడీ కార్డు...21 రకాల లోపాలకు గుర్తింపు

చిట్యాల రూరల్, జనవరి 22, ప్రభాతవార్త :

**దేశవ్యాప్తంగా దివ్యాంగులకు ఒకే విధమైన గుర్తింపు పత్రం కల్పించాలన్న ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం యూడీఐడీ (యూనిక్ డిజేబుల్ ఐడెంటిటీ) కార్డును అమలు చేస్తోంది. ఇప్పటివరకు వివిధ రకాల ధ్రువపత్రాలు, రాష్ట్రాలవారీగా భిన్న నిబంధనల కారణంగా దివ్యాంగులు సంక్షేమ పథకాలు పొందడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారంగా ఈ విధానాన్ని తీసుకొచ్చింది.**

### సులభమైన దరఖాస్తు విధానం..

యూడీఐడీ కార్డు కోసం దివ్యాంగులు స్వయంగా అంతర్జాలం ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ఆన్‌లైన్ ప్రక్రియలో ఇబ్బంది పడేవారికి మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కూడా ఉంది. దీని వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని దివ్యాంగులకు సైతం ఈ సదుపాయం అందుబాటులోకి వచ్చింది.

### 5 నుంచి 21 రకాల లోపలకు పెంపు

గతంలో సదరం ధ్రువపత్రం కేవలం ఐదు రకాల వైకల్యాలకే పరిమితమైంది. అయితే యూడీఐడీ అమలుతో దివ్యాంగుల పరిధిని విస్తరించి 21 రకాల లోపాలు ఉన్నవారిని అర్హులుగా గుర్తించారు. ఇది దివ్యాంగుల హక్కుల పరిరక్షణలో కీలక ముందడుగుగా భావిస్తున్నారు. ఇది లక్షలాది కుటుంబాల్లో కొత్త ఆశను నింపుతోంది.

### యూడీఐడీకి అర్హత కలిగిన 21 రకాల వైకల్యాలు ఇవే..

1. శాశ్వత వైకల్యం (ఎముకలు విరిగినవారు) 2. అంధత్వం 3. తక్కువ చూపు కలిగినవారు 4. చెవిటి, మూగ 5. కుష్ఠు వ్యాధి నయమైనవారు6. మరుగుజ్జు 7. మేధో వైకల్యం8. మానసిక సమస్యలు 9. ఆటిజం 10. సెరెబ్రల్ పాల్సీ 11. కండరాల బలహీనత 12. నరాల బలహీనత 13. నిర్దిష్ట అభ్యసన వైకల్యాలు 14. మల్టిపుల్ స్క్లెరోసిస్ 15. నత్తి 16. తలసేమియా 17. హీమోఫీలియా వైకల్యం 18. సికిల్ సెల్ వ్యాధి 19. బహుళ వైకల్యం 20. యాసిడ్ దాడి బాధితులు 21. పార్కిన్సన్ వ్యాధి

### యూడీఐడీ కార్డుతో అనేక ప్రయోజనాలు..

యూడీఐడీ కార్డు కలిగిన దివ్యాంగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పింఛన్లు, రాయితీలు, సంక్షేమ పథకాలు, విద్యా ఉద్యోగ అవకాశాలు సులభంగా అందే అవకాశం ఉంది. ఒక్క గుర్తింపు పత్రంతోనే దేశవ్యాప్తంగా ఎక్కడైనా సేవలు పొందే వెసులుబాటు కలగనుంది.

### విస్తృత అవగాహన అవసరం

యూడీఐడీ కార్డు గురించి సరైన అవగాహన లేక అనేక మంది దివ్యాంగులు ఇప్పటికీ దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు. సంబంధిత అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తే మరింత మంది లబ్ధిదారులు ముందుకు వచ్చే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోండి

చిట్యాల రూరల్, జనవరి 22, ప్రభాతవార్త :

జిల్లాలోని రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని వ్యవసాయ శాఖ కోరింది. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతుల డిజిటల్ డేటాబేస్‌లో భాగంగానే ఫార్మర్ రిజిస్ట్రీ అమలులోకి తీసుకొచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ ఫార్మర్ రిజిస్ట్రీలో రైతుల ఆధార్ నంబరు, భూమి వివరాలు, సాగు సమాచారం తదితర అంశాలు నమోదు చేస్తారు. ఫార్మర్ ఐడీ పొందిన రైతులకే కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీఎం కిసాన్, పంటల బీమా, ఇతర సంక్షేమ పథకాలు వర్తించే అవకాశం ఉంటుందని వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది.

### డిజిటల్ గుర్తింపుతోనే పథకాల లబ్ధి

ఇప్పటివరకు అనేక సందర్భాల్లో రైతుల వివరాల్లో తేడాల కారణంగా పథకాల లబ్ధి ఆలస్యం అవుతోంది. ఈ సమస్యకు పరిష్కారంగా ఫార్మర్ రిజిస్ట్రీని అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఒక్కసారి ఫార్మర్ ఐడీ నమోదు చేసుకుంటే భవిష్యత్తులో అమలయ్యే అన్ని ప్రభుత్వ పథకాలకు అది ఆధారంగా ఉపయోగపడనుంది.

### ఫార్మర్ రిజిస్ట్రీ వల్ల ప్రయోజనాలు ఇవీ..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు సులభంగా పొందే అవకాశం. పీఎం కిసాన్ పథకం కోసం ఫార్మర్ ఐడీ తప్పనిసరి. పంటల బీమా, రుణ రాయితీలు వేగంగా అందుతాయి. భవిష్యత్తులో ప్రవేశపెట్టే కొత్త పథకాలకు ఆటంకం ఉండదు. స్పష్టమైన రైతు గుర్తింపుతో మోసాలు తగ్గుతాయి. నమోదు అనంతరం రైతులకు ప్రత్యేక ఐడీ నంబరు జారీ.

### ఎలా నమోదు చేసుకోవాలి.?

రైతులు తమ సమీపంలోని రైతు వేదికలలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా ఉచితంగా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవచ్చు. అలాగే మీసేవా కేంద్రాల్లో రూ.15 రుసుం చెల్లించి కూడా నమోదు చేసుకునే అవకాశం ఉంది.

### నమోదుకు అవసరమైన పత్రాలు ఇవీ..

ఆధార్ కార్డు నంబరు.
పట్టాదారు పాసుపుస్తకం.
ఆధార్‌కు లింకు అయిన సెల్ నంబరు తప్పనిసరి.

## రవీందర్ మృతదేహానికి పలువురి నివాళులు

నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 22





నార్కెట్పల్లి పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ గ్రామపంచాయతీ సభ్యులు పసునూరి రవీందర్ అకాల మరణం చెందారు. ఆయన మృతి పట్ల పలువురు ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు సంతాపం తెలుపుతూ ఆయన అమృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. బిజెపి సీనియర్ నాయకులు పాల్వాయి భాస్కర రావు, మండల పార్టీ అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్, వార్డు సభ్యులు వడ్డగోని రామ లింగం, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు బిల్లకంటి శ్రీకాంత్, పసునూరి పాండురంగయ్య, పాల్వాయి ప్రసాద్,దేవరశెట్టి నారాయణ, పసునూరి శ్రీనివాస్, సంపత్,మంచి కంటి సంతోష్,పల్లెర్ల ప్రవీణ్, గర్రె వెంకన్న, భాషెట్టి శ్రీనివాస్, ప్రవీణ్, సిపిఎం పార్టీ నాయకులు చింతపల్లి బయన్న,కొప్పు శ్రవణ్ గౌడ్, ఆమనగంటి ఐలయ్య, మంద గిరి ప్రసాద్,లింగాల యాదయ్య, బోడ శేఖర్, ఆర్యవైశ్య మండల నాయకులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, సిపిఎం పార్టీ నాయకులు, తదితరులు ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన రేగట్టే

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 22





నార్కెట్ పల్లి మండలానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త పసునూరి ◌ ీ ం ◌ ర్ అనారోగ్యంతో అకాల మరణం చెందారు. ఆయన పార్థివ దేహానికి పూల మాల వేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు నల్గొండ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి, చెరువుగట్టు మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ. మండలంలోని చిన్న నారాయణపురం గ్రామం లో జంగిలి వెంకన్న,జంగిల్ శేఖర్ తల్లి, పార్టీ మండల నాయకులు జంగిలి మల్లికార్జున్ నానమ్మ జంగిలి వెంకమ్మ దశ దినకర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో చిన్న నారాయణపురం మాజీ సర్పంచ్ కొత్త నరసింహ యాదవ్, చెరువుగట్టు మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ, చిన్నారాంపురం ఉప సర్పంచ్ ఉదరి లింగాస్వామి , టీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎనాల శ్రీనివాస్ రెడ్డి, దాసోజు కోటి, వార్డు సభ్యులు కొత్త సురేష్, ఒగురి నాగేష్,ప్రవీణ్,వి. రమేష్,శివ, మహేష్,వెంకట్, శ్రీకాంత్, గ్రామ యువత పాల్గొన్నారు.

# మనీ ఉన్నోళ్లకే ప్రాధాన్యత

### పుర పోరులో వ్యయానికి వెనకాడని ఆశావాహులు

### కొన్ని మున్సిపాలిటీలో త్రిముఖ పోటీ

### గెలుపు గుర్రాల కోసం వేట

### నేతలకు తలనొప్పిగా మారిన అభ్యర్థుల ఎంపి

### భువనగిరి ఖిలపై అందరి దృష్టి

### మరోసారి వేడెక్కిన రాజకీయం

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికల సమరం రోజురోజుకూ రసవత్తరంగా మారుతోంది. అధికార, ప్రతిపక్షాల మధ్య పోరు ఒక్క ఎత్తయితే, టికెట్ ఆశావహుల మధ్య అంతర్గత పోటీ మరో ఎత్తుగా మారింది. మనీ ఉన్నోళ్లకే ప్రాధాన్యత అన్న విమర్శలు బలంగా వినిపిస్తుండగా, ఎన్నికల ఖర్చుకు వెనకాడని అభ్యర్థులు టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.పలు మున్సిపాలిటీల్లో పరిస్థితి త్రిముఖ పోటీకి దారి తీస్తోంది. అధికార పార్టీతో పాటు ప్రధాన ప్రతిపక్షం, స్వతంత్రులు లేదా స్థానిక ప్రభావశీలులు బరిలో దిగే అవకాశం కనిపిస్తోంది. దీంతో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. ప్రతి వార్డులోనూ గెలుపు గుర్రం ఎవరు? అన్న చర్చ జోరుగా సాగుతోంది.టికెట్ల ఎంపిక నేతలకు పెద్ద తలనొప్పిగా మారింది. ఒకవైపు ఆర్థికంగా బలమైన వారు, మరోవైపు ప్రజల్లో ఆదరణ ఉన్న నాయకులుఇద్దరిలో ఎవరిని ఎంపిక చేయాలన్న విషయంలో పార్టీ పెద్దలు సందిగ్ధంలో పడ్డారు. కొన్ని చోట్ల టికెట్ రాకపోతే రెబల్స్ గా బరిలో దిగుతామంటూ ఆశావహులు బహిరంగంగానే హెచ్చరికలు చేస్తున్నారు.

ముఖ్యంగా ..భువనగిరి ఖిల (మున్సిపాలిటీ)పై అందరి దృష్టి కేంద్రీకృతమైంది. ఇక్కడ గెలుపు ప్రతిష్ఠాత్మకంగా మారడంతో అన్ని పార్టీలు వ్యూహాలు మార్చుకుంటున్నాయి. గత ఎన్నికల ఫలితాలు,సామాజిక సమీకరణాలు, అభ్యర్థుల బలాబలాలన్నీ పునఃసమీక్షి స్తున్నారు.ఈ పరిణామాలతో భువనగిరి ప్రాంత రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. రానున్న రోజుల్లో టికెట్ల ప్రకటనతో పరిస్థితి మరింత ఉత్కంఠగా మారే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

#### మనీ ఉన్నోళ్లకే ప్రాధాన్యత ...

పురపోరులో డబ్బు దర్పం!మున్సిపల్ ఎన్నికల సమరం వేడెక్కుతోంది. ప్రజాసేవ కంటే ఆర్థిక బలంనే ప్రధాన అర్హతగా మారిన పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. నిబద్ధత, సేవాభావం ఉన్న నాయకులు వెనుకబడుతుండగా, కోట్ల రూపాయల ఖర్చుకు వెనకాడని ఆశావాహులే ముందంజలో నిలుస్తున్నారు. దీంతో సామాన్యుడికి అవకాశం ఎక్క?" అనే ప్రశ్న పట్టణ రాజకీయాల్లో బలంగా వినిపిస్తోంది. ఇదిలా ఉండగా ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 19 మున్సిపాలిటీలు ఉండగా వాటిలో నకిరేకల్ మున్సిపాలిటీ మినహా మిగిలిన పద్దెనిమిది మున్సిపాలిటీలో ఎన్నికల నిర్వహించేందుకు అధికారులు సమాయత్తం అవుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 6 మున్సిపాలిటీ పరిధిలో 104 వార్డు స్థానాలకు, నల్గొండ జిల్లాలో 8 మున్సిపాలిటీల పరిధిలో 171 వార్డు స్థానాలకు, సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీల పరిధిలో 141 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణకు అధికారులు కసరత్తును ముమ్మరం చేస్తున్నారు.

#### పుర పోరులో ఖర్చు అస్త్రం...

భువనగిరి, ఆలేరు, మోత్కూరు, చౌటుప్పల్, యాదగిరిగుట్ట, పోచంపల్లి మున్సిపాలిటీల్లో అభ్యర్థుల ఖర్చు హద్దులు కాగితాలకే పరిమితమయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో కొన్ని మున్సిపాలిటీల్లోత్రిముఖ పోటీ కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ప్రధానంగా భువనగిరి చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఈ పరిస్థితి కనిపిస్తుంది. మరికొన్ని మున్సిపాలిటీల్లో అధికార పార్టీ, ప్రతిపక్షం, స్వతంత్ర అభ్యర్థుల మధ్య త్రిముఖ పోటీ నెలకొంది.భువనగిరి,చౌటుప్పల్,యాదగిరిగుట్ట,ప్రాంతాల్లో పోరు అత్యంత రసవత్తరంగా మారింది. ఒకవైపు పార్టీ గుర్తు, మరోవైపు వ్యక్తిగత పలుకుబడి, ఇంకోవైపు కుల సమీకరణలు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే స్థాయికి చేరుకున్నాయి.

#### గెలుపు గుర్రాల' కోసం వేట..

ప్రధాన పార్టీల్లో టికెట్ల కేటాయింపు యుద్ధమే సాగుతోంది. వర్గపోరు, గ్రూపు రాజకీయాలు తీవ్రంగా పెరిగాయి. ఎవరు గెలుపు గుర్రం?" అన్నదే నేతలకు పెద్ద తలనొప్పిగా మారింది.ఆర్థికంగా బలమైన వారుసామాజిక వర్గం బలంగా ఉన్న వారు,స్థానికంగా ప్రజాదరణ ఉన్న వారు ఈ మూడు అంశాల మధ్య పార్టీలుతర్జనభర్జనపడుతున్నాయి.కొందరికి టికెట్లు దక్కక అసంతృప్తి రాజుకుంటోంది.

#### భువనగిరి ఖిలాపై అందరి దృష్టి...

భువనగిరి మున్సిపాలిటీ రాజకీయం ఇప్పుడు జిల్లా మొత్తానికి కేంద్ర బిందువుగా మారింది. ఇక్కడి ఫలితం ఇతర పట్టణాలపై ప్రభావం చూపుతుందని రాజకీయ విశ్లేషకులుఅభిప్రాయపడుతున్నారు.గతంలో అధికారంలో ఉన్న పార్టీ ఈసారి గట్టి సవాల్ విసురుతున్న వాతావరణ కనిపిస్తుంది .ప్రతిపక్షం,స్వతంత్రుల ప్రభావంఇవి భువనగిరి ఎన్నికలను మరింత కీలకంగా మార్చాయి.

#### మరోసారి వేడెక్కిన రాజకీయం..

రాత్రి సమావేశాలు, రహస్య చర్చలు, వ్యూహాత్మక పొత్తులుఇవన్నీ పట్టణ రాజకీయాలను మరింత వేడెక్కిస్తున్నాయి. ప్రజా సమస్యలు పక్కకు వెళ్లి, ఎలా గెలవాలి? ఎంత ఖర్చు పెట్టాలి? ఎవరిని లాగాలి? అన్నదే ప్రధాన చర్చగా మారింది.మున్సిపల్ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పునాది కావాలి. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో అవి డబ్బు ఆధిపత్యానికి వేదికగా మారుతున్నాయన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. నిజమైన ప్రజాసేవకులు ముందుకొచ్చి, ప్రజల విశ్వాసం గెలుచుకునే రాజకీయాలు ఎప్పుడు వస్తాయో చూడాలి.

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుంది

### ఎమ్మెల్యే మందుల సామేల్..

నూతనకల్.. జనవరి 22 ప్రభాతవార్త..

ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్క లబ్ధిదారునికి లబ్ధి చేకూరుతుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు.గురువారం మండల పరిధిలోని బక్క హేమ్లా తండా గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించడంతో పాటు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.గ్రామాలను గ్రామాలలోని ప్రజలను



అభివృద్ధి చేయడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఆ దిశగానే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ,మహిళలకు వడ్డీ లేని రుణాలు అందజేత,ఉచిత విద్యుత్తు,ఉచిత బస్సు,వంటి అనేక సంక్షేమ పథకాలను అందజేస్తూ అన్ని రకాలుగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.అనంతరం కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,స్థానిక సర్పంచ్ గుగులోతు కృష్ణ నాయక్, సర్పంచులు గుగులోత్ శంకర్ నాయక్,జటంగి నాగలక్ష్మి గణేశ్ యాదవ్,అనంతుల శ్రీనివాస్ గౌడ్,పాండవుల లింగయ్య, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత,ఎంపీ ఓ శశికళ, సేవాదళ్ నియోజకవర్గం అధ్యక్షులు పాల్వాయి నాగరాజ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, మూడ్ మోహన్ నాయక్,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు,కళ్యాణ లక్ష్మి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మందుల సామెల్‌తో వేల్పూచర్లకు అభివృద్ధి

బాజాజిరెడ్డిగూడెం, జనవరి 22 (ప్రభాత వార్త):

రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, బీదలు, రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. ఉద్యమ కాలంలో ప్రజల కష్టాలు తెలిసిన కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాది రూపాయలు కేటాయించి గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. గురువారం జనగామ–సూర్యాపేట హైవే నుంచి వేల్పూచర్ల గ్రామానికి వెళ్లే బీటి రోడ్డు పనులకు రూ. కోటి 50 లక్షలతో శంకుస్థాపన చేయడంతో పాటు గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ వాతావరణం చాలా బాగుందని, గ్రామ ప్రజలంటే తనకు ఎంతో అభిమానమని పేర్కొంటూ పంచాయతీకి ప్రహరీ గోడ, అంగన్వాడీ భవనం, ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఝాన్సీ, తహసీల్దార్ శ్రీకాంత్, వేల్పూచర్ల సర్పంచ్ చెరుకు వెంకటమ్మ వెంకన్న, ఉపసర్పంచ్ వజ్జె రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్, జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ భైరబోయిన సైదులు, పి ఎ సి ఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు మోరపాక సత్యం, వార్డు సభ్యులు ఖమ్మంపాటి మధుసూదన్, అక్కేనేపల్లి రమేష్, నాయకులు ఊటుకూరి రవీందర్, చిక్కుల శేఖర్, చెరుకు విజయ్, సంపతి విష్ణు, చెరుకు శైలేందర్, గైగుళ్ల వీరయ్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు రోడ్డు ప్రమాదాల నివారణకు అంబాసిడర్స్ గా ఉండాలి.

### తల్లిదండ్రులకు, చుట్టుప్రక్కల వారికి రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించాలి. కె.నరసింహ , ఎస్పి సూర్యాపేట జిల్లా.

సూర్యాపేట, జనవరి 22, ప్రభాతవార్త:

అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత మహా ఉద్యమం, జాతీయ రోడ్డు భద్రత మాసిత్సవాల్లో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో సూర్యాపేట పట్టణ పోలీసు, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో 2000 వేల మంది విద్యార్థులు, ఆటో, బారి వాహనాల డ్రైవర్స్, స్థానిక యువత, పౌరులతో కలిసి బారి రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పి నరసింహ హాజరై ప్రారంభించారు. స్థానిక 60 ఫీట్ల రోడ్డు నుండి ప్రారంభమైన నల్లాభావి సెంటర్, వాణిజ్య భవన్, శంకర్ విలాస్ సెంటర్, ట్యాంక్ బండ్ చౌరస్తా ల మీదుగా స్కూల్ వరకు నిర్వహించారు. జర్నలిస్టు లకు, టీచర్స్ కు, పౌరకు 150 హెల్మెట్ పంపిణీచేశారు.అనంతరం,స్కూల్ నందు ఏర్పాటు చేసిన సమావేశం నందు ఎస్పి గారు విద్యార్థులను, డ్రైవర్లను ఉద్యేసించి మాట్లాడారు.నేటి బాలలే రేపటి పౌరులు, రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం విద్యార్థులు భాగస్వామ్యం కావాలి, అంబాసిడర్స్ గా ఉండాలి, తల్లిదండ్రులకు, చుట్టుప్రక్కల వారికి రోడ్డు భద్రత గురించి, ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులు తెలియజేయాలి అని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు ప్రమాద మరణాల నివారణ ప్రతిఒక్కరి లక్ష్యం కావాలి, ప్రస్తుత సమాజంలో దేశరక్షణలో కంటే రోడ్డు ప్రమాదాల బారినపడి మృత్యువాత పడేవారు ఎక్కువగా ఉన్నారు. దేశంలో సంవత్సరానికి 5 లక్షలకు పైగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి వీటిల్లో 1.5 లక్షల పైగా పౌరులు మరణిస్తున్నారు, 4 లక్షల వరకు క్షతగాత్రులు అవుతున్నారు, మన తెలంగాణా రాష్ట్రంలో సంవత్సరానికి సగటున 7 వేల మందికి పైగా పౌరులు ఈ రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారు అన్నారు. ఈ ప్రమాదాలను నివారించడం, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యం చేరడం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీస్ శాఖ, రాష్ట్ర డిజిపి గారు అరైవ్ అలైవ్ అనే రోడ్డు భద్రత మహా ఉద్యమం కార్యక్రమం ప్రారంభించడం జరిగినది అన్నారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో ప్రభుత్వం ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మసోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది, ఈ కార్యక్రమం ద్వారా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పట్ల ప్రజలకు, విద్యార్థులకు, వాహనదారులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం అన్నారు. వాన దారుల నిరక్ష్యం వల్లనే అధిక ప్రమాదాలు సంభవిస్తున్నవి అని తెలిపారు. ప్రయాణ సమయంలో ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని సూచించారు. ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలి అని విజ్ఞప్తి చేశారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్ తప్పక ధరించాలి, కారు, పెద్ద వాహనాల్లో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలి, మద్యం తాగి వాహనాలు నడపవద్దు, రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపవద్దు, తప్పుడు మార్గంలో వాహనాలు నడపవద్దు, వాహనాలకు అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలి లైసెన్స్ కలిగి ఉండాలి అని కోరారు. తల్లిదండ్రులు పిల్లల కు వాహనాలు ఇవ్వవద్దు అని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణలో బాధ్యతగా ఉంటాం, రోడ్డు భద్రత నియమ నిభందనలు పాటిస్తూ సురక్షిత డ్రైవింగ్ చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. పోలీస్ కళాబృందం వారు పాటలతో రోడ్డు భద్రత గురించి వివరించారు.పోలీస్ సేవలో వేగం పారదర్శకత పెంచడంలో భాగంగా రాష్ట్ర డిజిపి బాధితుల ఇంటివద్దనే పోలీస్, ఇంటి నుండే యాప్ ఆర్ ఐ అనే ప్రణాళికను తీసుకొచ్చారని దీనిలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ పటిష్టంగా పని చేస్తుందని తెలిపినారు. ఈ కార్యక్రమం ద్వారా అభద్రతాభావంలో ఉన్న వారికి త్వరగా తిను పోలీస్ సేవలు అందుతాయని, ఎవ్వరూ కూడా పోలీస్ స్టేషన్ ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు అన్నారు.ఈ కార్యక్రమం నందు స్థానిక డిఎస్పీ ప్రసన్న కుమార్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, రూరల్ సీఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఆర్టిసి డివిజనల్ మేనేజర్ సునీత, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆదిత్య, ఎస్ఐ లు సాయిరాం, బాలు నాయక్, ఏడుకొండలు, శివతేజ, మహేందర్, బాలు నాయక్, శ్రీకాంత్, మహేష్, ఆటోమొబైల్ షో రూమ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కమలాకర్, పోలీసు సిబ్బంది, ఆర్టీఏ సిబ్బంది, విద్యార్థులు,

# హత్యకేసులో ముగ్గురికి యావజ్జీవ కారాగార శిక్ష

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఆస్తి తగాదాలో తన ఇద్దరు కుమారులతో కలిసి భర్తను రోకలిబండతో కొట్టి అతి దారుణంగా హత్యచేసిన భార్యతో పాటు ఇద్దరు కుమారులకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు వెల్లడించింది. ఈ సంఘటనకు సంబంధించి పాలకుర్తి సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. జూన్ 9, 2017 రోజున మొండ్రాయి గ్రామానికి చెందిన మృతుడు బూర్గుల ప్రభాకర్ (58), నిందితురాలైన భార్య అయిన బూర్గుల పూలమ్మతో పెళ్ళిచేసుకొని కొన్ని సంవత్సరాల అనంతరం మృతుడికి భార్యతో మనస్పర్ధలు రావడంతో దంపతులిద్దరు గత 13సంవత్సరాలు వేరుగా వుంటున్నారని, పెద్ద మనుషుల సమక్షంలో మృతుడు భార్యతో తిరిగి జీవిస్తున్న సమయంలో మృతుడు కుమార్తె పెళ్ళి, ఆస్తి విషయంలో తరుచుగా మరోమారు ఇరువురుకి గొడవలు జరిగేవని, దీనితో నిందితురాలు తన ఇద్దరు కుమారులైన భూర్గుల మురళి, భూర్గుల శ్రీకాంత్‌లతో కలసి జూన్ 9, 2017 రోజున మృతుడితో గొడవ పడటంతో నిందితులు ముగ్గురు కలసి మృతుడు భూర్గుల ప్రభాకర్‌ను రోకలి బండతో కొట్టి అతి దారుణం హత్య చేశారన్నారు. మృతుడి తమ్ముడు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న కొడకండ్ల పోలీసులు అప్పటి పాలకుర్తి సిఐ కరుణాసాగర్‌రెడ్డి, ఎస్ఐ సత్యనారాయణ దర్యాప్తు చేపట్టిన సరైన సాక్ష్యాధారాలతో ముగ్గురు నిందితులపై ఛార్జిషీట్ సమర్పించడంతో ప్రస్తుత సీఐ పాలకుర్తి వి.జానకిరామ్‌రెడ్డి, ప్రస్తుత కొడకండ్ల ఎస్ఐ సిహెచ్.రాజు, కోర్టు కానిస్టేబుల్ నరేష్‌లు సాక్షులను కోర్టు హాజర్ పర్చడంతో పబ్లిక్ ప్రాసిక్యూటర్ హరిశ్చంద్రప్రసాద్ బాధితుల తరఫున వాదనలు వినిపించగా, గురువారం జనగామ జిల్లా జడ్జి బి. ప్రతిమ ముగ్గురు నిందితులకి జీవిత ఖైదు తోపాటు వేయి రూపాయలు జరిమానా విధిస్తూ తుది తీర్పు విలువరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ సిబ్బందిని అభినందించారు.

# సంక్షేమ పథకాల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

## -ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**బచ్చన్నపేట, జనవరి 22 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, సంక్షేమ పథకాల అమలులో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు. గురువారం మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో కీ.శే.మల్లవరం రమేష్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు మల్లవరం వెంకటేశ్వర్‌రెడ్డి సుమారు 2 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన ఉచిత మంచినీటి ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గ్రామసర్పంచ్ నూకల కల్పనరాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఎన్నికలముందు ఆరుగ్యారంటీల పేరుతో ఆకాశమేహద్దుగా హామీలు గుప్పించిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చాక ప్రజలను నమ్మించి వంచించిందని మండిపడ్డారు.



పేదలకుఇచ్చే రేషన్‌కార్డుల నుండి రైతులకు ఇచ్చేభరోసా వరకు ప్రతీవిషయంలోనూ ప్రభుత్వం కాలయాపన చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. ప్రతీఒక్క వర్గాన్ని మోసం చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ పాలన సాగుతోందని ఆయన విమర్శించారు. అంతకుముందు, గ్రామస్తుల దాహార్తిని తీర్చేందుకు మల్లవరం వెంకటేశ్వర్‌రెడ్డి ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. మనిషి జీవనానికి సాగునీరు, మంచినీరు ఎంతో కీలకమని, తండ్రి జ్ఞాపకార్థం ప్రజలకు ఉపయోగపడే ప్లాంట్‌ను ఏర్పాటు



చేయడం గొప్ప విషయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిడుగు పిడుగు మహేష్, వార్డు సభ్యులు రాజిరెడ్డి, లోకేష్, భార్గవి, శ్రీకాంత్, మండలపార్టీ అధ్యక్షుడు బోడిగం చంద్రారెడ్డి, మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు ఫిరోజ్, రవికుమార్ మాజీ సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి, చల్లా శ్రీనివాస్ రెడ్డి, పూర్ణచందర్, బాల్‌రెడ్డి, ముసిని రాజుగౌడ్, అజీం, మురళి, పరశురాములు, గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదు

## - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**చిల్పూర్, జనవరి 22 ప్రభాతవార్త :**

జాతరకువచ్చే భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు, జాతర కమిటీ చైర్మన్లు, స్థానిక సర్పంచులు సమన్వయంతో పనిచేసి సమ్మక్క సారలమ్మ జాతరలను విజయవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. నియోజకవర్గ పరిధిలో జరిగే మినీ సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంతాలు చిల్పూర్ మండలంలోని కొండాపూర్, శ్రీపతిపల్లి, లింగంపల్లి, గార్లగడ్డ తండా, ఫతేపూర్, చిల్పూర్, స్టేషన్‌ఘనపూర్ మండలంలోని జిట్టేగూడెం, తాటికొండ, ఇప్పగూడెంలలో జరిగే ఏర్పాట్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంబంధితశాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతర ప్రాంతాలలో ఫార్మేషన్ రోడ్లు, గద్దెల కలరింగ్, టాయిలెట్స్, తాగునీరు, విద్యుత్‌శాఖ సంబంధిత పనులన్నింటిని 24వ తేదీ నాటికి పూర్తిచేయాలని 25వ తేదీన పనులను ప్రారంభోత్సవం చేసుకోవాలని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ఏడు మినీ సమ్మక్క సారలమ్మ జాతరలలో వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం 54లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే 9లక్షల ఎంపీ నిధులతో 6జాతరలలో హైమాస్ లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఫార్మేషన్ రోడ్లు, విద్యుత్ వంటి పనులకు మరో 26లక్షలు మంజూరు చేసినట్లు మొత్తం 89లక్షల 50వేలతో జాతరలలో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు అన్నిరకాల వసతులు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. జాతర స్పెషల్ ఆఫీసర్లు జాతర జరిగే నాలుగు రోజులు అందుబాటులో ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు. జాతరలలో పారిశుధ్య నిర్వహణ పక్కాగా చేపట్టాలని, జాతర జరిగే ప్రాంతంలోని చుట్టుపక్కల గ్రామాలనుండి



పారిశుధ్య సిబ్బందిని నియమించుకోవాలని తెలిపారు. అలాగే పోలీస్ అధికారులు పటిష్టమైన భద్రతచర్యలు తీసుకోవాలన్నారు. అందరూ సమన్వయంతో పనిచేసి జాతరలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ ఆలయకమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఆర్డివో వెంకన్న, లింగంపల్లి జాతర చైర్మన్ కందకొలు శ్రీనివాస్, శ్రీపతిపల్లి చైర్మన్ పింగిలి యోగనధన్ రెడ్డి, పంచాయతీరాజ్, విద్యుత్, రూరల్ వాటర్ సప్లై, ఎండోమెంట్, రెవిన్యూ, పోలీస్ శాఖల అధికారులు, జాతర కమిటీల చైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ పోగొట్టుకున్న బాధితులకు తిరిగి అప్పగించిన పోలీసులు

**జనగామ టౌన్, జనవరి 22 ప్రభాతవార్త :**

సీఇఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ పోగొట్టుకున్న బాధితులు తిరిగి వారి ఫోన్ లభించే అవకాశం ఉంటుందని డీసీపీ రాజమహేంద్రనాయక్ తెలిపారు. సీఇఐఆర్ పోర్టల ద్వారా మొబైల్ ఫోన్లను ట్రేసింగ్‌చేసి బాధితులకు తిరిగి అందచేసే కార్యక్రమంలో భాగంగా గురువారం జనగామ ఏసీపీ కాన్ఫరెన్స్ హాల్‌లో మొబైల్ పోగొట్టుకున్న సుమారు 50మంది బాధితులకు మొబైల్ ఫోన్లను వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ అప్పగించారు. ఈసందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తమ మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే మొబైల్ పోగొట్టుకున్న వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసి సీఇఐఆర్ పోర్టల్‌లో నమోదు చేయడం ద్వారా మొబైల్ రికవరీ అయ్యే



అవకాశం ఉంటుందని తెలియచేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ విలువైన వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీపీలు, సీఐలు, పలువురు ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అన్న ప్రసాద వితరణ కు దాతల సహకారం

**మునగాల, జనవరి 22, ప్రభాతవార్త :**

మునగాల మండల కేంద్రములో గల శ్రీషిరిడీ సాయిబాబా మందిరం లో ప్రతి గురువారం అన్న ప్రసాద వితరణ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన దాతలు సహకారంతో రెండు సంవత్సరాలుగా ఆలయంలో ప్రతి గురువారం అన్నప్రసాదాన్ని భక్తులకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆలయంలో నిత్య పూజా కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు భక్తులకు ఎలాంటి అసౌకర్యం గురి కాకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సౌకర్యాలు కల్పిస్తూ ఆలయా అభివృద్ధి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తులు ప్రతి ఒక్కరు సహకరించి ఆలయ అభివృద్ధి కృషి చేయాలని వారు కోరారు. ప్రతి ఒక్కరూ దైవ కార్యాలయాల్లో పాల్గొనాలని తెలిపారు. గ్రామానికి చెందిన కుంచెం.హరి కుమార్ సుధా , కోధా టి శ్రీను కవిత, దేవ రం. రవీందర్ రెడ్డి రమ్య, దేవి నేని వెంకటేశ్వరరావు జ్ఞాపకార్ధం ధర్మపత్ని శ్రీలత కుమారుడు త్రిలోక్ చౌదరి పెను గొం డ వెంకట దుర్గా ప్రసాద్ .రమాదేవి , వంగవీటి .వెంకట గురుమూర్తి లక్ష్మీ, దంపతులు సహకరించినట్లు తెలిపారు.

# కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి



**నిడమనూరు ప్రభాతవార్త జనవరి22**

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ గురువారం ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ ను కొత్తగా గెలిచిన సర్పంచులు తమకు నచ్చిన వారిని పెట్టుకుని పాతవారిని వేధింపులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండేటి శ్రీను, కోటేష్, గురవయ్య, రాములు, శేఖర్, సైదమ్మ క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ సబ్ సెంటర్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా వైద్యాధికారి

**గుర్రంపోడు జనవరి 22 ప్రభాతవార్త:**



గుర్రంపోడు మండలంలోని తానేదారుపల్లి లో గల హెల్త్ సబ్ సెంటర్ ను జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. సబ్ సెంటర్లో గల రికార్డులను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట మండల వైద్యాధికారి భవాని చక్రవర్తి, సూపర్వైజర్లు సైదులు, విజయమ్మ, ఎం ఎల్ హెచ్ పి ఫరీద్, ఏఎన్ఎం రత్నకుమారి, ఆశ కార్యకర్త చె న్నమ్మ ఉన్నారు.

# బాలపేటలో అక్షరాభ్యాసం

**తల్లాడ, జనవరి 22, ప్రభాతవార్త**

మండల పరిధిలోని బాలపేట అంగన్‌వాడీ సెంటర్లో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, మాజీ సర్పంచ్, సిబ్బంది పాల్గొన్నారు.